Aruna Bhumi Telugu Daily
RNI APTEL/25/A1236

# అరుణభూమి

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు సంపుటి : 02 సంచిక : 96 ఎడిటర్ : ఆర్ చంద్రశేఖర్ రావు పేజీలు : 08, వెల రూ. 2 రూ/ ఆదివారం 27-09-2026




లెక్కలేనంత మంది వైసీపీ నేతలపై కేసులు పెట్టారు: అంబటి రాంబాబు

అరుణభూమి దినపత్రికకు
విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన అరుణభూమి తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

### అన్నమయ్య జిల్లాలో హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు

# రద్దు వెనుక మతలబు ఏంటి ?

**గాల్లో దీపంలా రాష్ట్రంలో ప్రాజెక్టుల పరిస్థితి**

- వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి సూటి ప్రశ్న
- తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సరికొత్త పారిశ్రామిక విధానం
- పగలు ప్రాజెక్టుల ప్రకటనలు, అర్ధరాత్రి రద్దు చేస్తూ జీవోలు




రాష్ట్రంలో ముందుచూపు లేకుండా ప్రాజెక్టులు ప్రకటించడం, ఆ తర్వాత వాటిని మొదలు పెట్టలేక అర్ధరాత్రి జీవోలతో హఠాత్తుగా రద్దు చేయడం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

### ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదు



రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు': కేటీఆర్

'ప్యారడైజ్' సినిమాకి పోతునా: కేటీఆర్

రైతుబంధుపై ప్రభుత్వాని తప్పుబట్టిన కేటీఆర్

హామీలు అమలు కాలేదని ఆరోపణ

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ 'నిజాయతీ గల మోసగాడు' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు పాలిచ్చే బర్రెను వదిలి తనే దునపోతును తెచ్చుకునారని అనారు.తెలంగాణ భవన్‌లో శనివారం మిగతా 2లో

### ఆధార్ కార్డుతో మద్యంషాపు

# లైసెన్సుకు అప్లై చేసుకోవచ్చు

**మద్యం షాపుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి**

- ఆధార్ కార్డు ఉన్నవారెవరైనా మద్యం షాపు లైసెన్స్ కోసం అప్లై చేసుకోవచ్చునని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- శనివారం వైజాగ్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్యం షాపుల డ్రా వివరాలు వెల్లడించారు.
- అక్టోబర్ 5న డ్రా తీసి షాపుల్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. కేటాయింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు.




ఆధార్ కార్డు ఉన్నవారెవరైనా మద్యం షాపు లైసెన్స్ కోసం అప్లై చేసుకోవచ్చునని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శనివారం వైజాగ్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. మద్యం షాపుల డ్రా వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 5న డ్రా తీసి షాపుల్ని కేటాయిస్తామని పేర్కొన్నారు. మిగతా 2లో

# స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ వ్యూహరచన



- కూటమి పార్టీలతో సమన్వయం.. బలమైన అభ్యర్థుల ఎంపికపై కీలక చర్చ
- కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశంలో యస్. విష్ణువర్ధన్ రెడ్డి
- రాబోయే స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.


కదిరి: రాబోయే స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు మిగతా 2లో

### పిక్సెల్స్ అయినా, పైపులైనా..

# లక్ష్యం ఒక్కటే

**'ది ప్రింట్' కథనంపై సీఎం చంద్రబాబు స్పందన**

- రాష్ట్రంలో భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్.
- ది ప్రింట్ వ్యవస్థాపకుడు శేఖర్ గుప్తా పోస్టుపై స్పందించిన చంద్రబాబు
- పిక్సెల్స్ నుంచి పైపుల వైపు తన పాలన పయనం సాగిందన సీఎం
- అభివృద్ధి ఫలాలు సామాన్యుడికి చేరాలనదే తన నమ్మకమని వెల్లడి
- సమస్యల పరిష్కారం, జీవనోపాధి కల్పనే ప్రధాన ఉద్దేశమని స్పష్టీకరణ
- దశాబ్దాలుగా ఎదురుచూస్తున చివరి ఆయకట్టు రైతులకు నీరందించడమే లక్ష్యం
- ఏపీలో తీవ్రవాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.




ఏపీలో తీవ్రవాయుగుండం కారణంగా గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మరో 24గంటల పాటు భారీ వర్షసూచన ఉన్నట్టు వాతావరణశాఖ చెబుతోంది. అయితే భారీ వర్షాలు, మిగతా 2లో

# ఎన్నికల సంఘంపై విశ్వాసం కాపాడాలి



- దేశంలో ప్రజాస్వామ్యం పరివర్తనం చెందాలంటే కేంద్ర ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.
- ఇటీవల ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తించాయని పేర్కొంటూ ఆయన ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం పరివర్తనం చెందాలంటే కేంద్ర ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం ఉండాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇటీవల ఎన్నికల మిగతా 2లో

# నను టచ్ చేస్తే జీవితాంతం బాధపడతారు

- తనను టచ్ చేయవద్దని డీఎంకేకు వారింగ్ ఇచ్చిన విజయ్
- జయలలితను స్టాలిన్ విమర్శించిన వీడియో ఇప్పటికీ వైరల్ అవుతోందన సీఎం
- అప్పుడు జయలలితకు, ఇప్పుడు టీవీకేకి డీఎంకేనే శత్రువు అని వ్యాఖ్య



తమిళనాడులో పోక్సో కేసు వ్యవహారం రాజకీయంగా మరోసారి చర్చకు వచ్చింది. గ్రానైట్ వ్యాపారి వీరమణికి సంబంధించిన పోక్సో కేసును గతంలో అధికారంలో మిగతా 2లో

## 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

- బంగారం కొనుగోళ్లు తగ్గించాలని భారతీయులకు ప్రధాని మోదీ మరోసారి పిలుపు
- విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసేందుకే ఈ విజ్ఞప్తి
- పండగల సీజన్‌లో ఈ పిలుపునకు స్పందనపై ఉత్కంఠ
- వినాయక చవితికి 15 శాతం మేర తగ్గిన బంగారం అమ్మకాలు



అత్యవసరమైతే తప్ప బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతీయులకు మరోసారి విజ్ఞప్తి చేశారు. దేశ విదేశీ మారక ద్రవ్య (ఫారెక్స్) నిల్వలను కాపాడుకునేందుకు ఈ చర్య దోహదపడుతుందని ఆయన సూచించారు. త్వరలో రానున ధన్‌తేరస్, మిగతా 2లో

# పోలీసులు భయాన్ని కాదు భరోసా కల్పించాలి




- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత
- క్రమశిక్షణ, నిజాయితీ, మానవత్వంతో విధులు నిర్వహించాలి
- సాంకేతిక పరిజ్ఞానంతో కేసులకు సత్వర పరిష్కారం చూపాలి
- పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
- అధికారంలోకి రాగానే 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

కడప : "పోలీసు విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, ధైర్యం, మానవత్వం ఎంతో కీలకం. పోలీసు యూనిఫాం ప్రజలకు భరోసా కల్పించేలా పనిచేయాలి. పోలీసు- అంటే భయం కాదు.. ప్రజలకు భరోసా అనే భావన ప్రజల్లో కలిగేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలి" అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత నూతన పోలీసు కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు. బాకరాపేటలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ మిగతా 2లో

### సంఘ్ పరివార్

# దేశాని విభజిస్తోంది

**కేరళం పర్యటనలో ముఖ్యమంత్రి**

- కేసీ నుంచి 'ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు' పురస్కారాని స్వీకరిస్తున సీఎం రేవంత్‌రెడ్డి
- దానివల్ల ప్రజాస్వామ్యానికి అతిపెద్ద ముప్పు: సీఎం రేవంత్‌రెడ్డి
- దేశ విభజన యత్నాలకు తెరదించాలంటే రాహుల్‌ను ప్రధాని చేయాలి
- కేసీ వేణుగోపాల్ నుంచి ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు స్వీకరణ
- దేశాని కులమతాలు, ప్రాంతాలు, భాషల పేరుతో విభజించేందుకు సంఘ్ పరివార్ ప్రయతిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు.
- దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆ సంస్థ పరిణమించిందని దుయ్యబట్టారు.
- ఈ నేపథ్యంలో దేశంలో రెండు పరివార్‌ల మధ్య నేరుగా రాజకీయ పోరాటం కొనసాగుతోందని.. అందులో ఒకటి సంఘ్ పరివార్ అయితే.. రెండోది దేశ ఐక్యత కోసం పనిచేస్తున గాంధీ పరివార్ అని చెప్పారు.
- దేశాని రక్షించాలనా, మన స్వేచ్ఛను కాపాడుకోవాలనా, దేశ విభజన ప్రయతాలకు తెరదించాలనా యావత్ దేశమంతా గాంధీ పరివార్‌కు అండగా నిలవాలని.. రాహుల్ గాన్ధీని ప్రధానమంత్రి అయ్యేలా చూడాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.



హైదరాబాద్: దేశాని కులమతాలు, ప్రాంతాలు, భాషల పేరుతో విభజించేందుకు సంఘ్ పరివార్ ప్రయతిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఆ సంస్థ పరిణమించిందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో దేశంలో రెండు పరివార్‌ల మధ్య నేరుగా రాజకీయ పోరాటం కొనసాగుతోందని.. అందులో ఒకటి సంఘ్ పరివార్ అయితే.. రెండోది దేశ ఐక్యత కోసం పనిచేస్తున గాంధీ పరివార్ అని చెప్పారు. దేశాని రక్షించాలనా, మన స్వేచ్ఛను కాపాడుకోవాలనా, దేశ విభజన ప్రయతాలకు తెరదించాలనా యావత్ దేశమంతా గాంధీ పరివార్‌కు అండగా నిలవాలని.. రాహుల్ గాన్ధీని ప్రధానమంత్రి అయ్యేలా చూడాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేరళంకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత మాజీ మంత్రి ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఏర్పాటైన ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ మిగతా 2లో

# హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు



- హైదరాబాద్ జీపీఓ హోదా తగ్గింపు ప్రతిపాదనను విరమించుకోవాలని కేంద్రానికి ఒవైసీ లేఖ
- జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి 'బీ'కి మార్చడాని వ్యతిరేకించిన హైదరాబాద్ ఎంపీ
- ఇది వందేళ్ల చారిత్రక సంస్థ అని, పనిభారం అధికమని లేఖలో వెల్లడి
- తెలంగాణలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో ఇక్కడే ఉందని గుర్తు చేసిన అసద్
- కేంద్ర మంత్రులు పెమ్మసాని, సింధియా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి

హైదరాబాద్ నగరానికి చారిత్రక వారసత్వంగా ఉన హైదరాబాద్ జనరల్ పోస్టాఫీస్ (జీపీఓ) హోదాను తగ్గించాలన ప్రతిపాదనను తాము వ్యతిరేకిస్తునట్టు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని కోరుతూ కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలకు మిగతా 2లో

# నను టచ్ చేస్తే జీవితాంతం బాధపడతారు

ఉన డీఎంకే ప్రభుత్వం దాచిపెట్టిందంటూ తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై డీఎంకే, అనాడీఎంకే ఎందుకు మౌనం వహిస్తునాయంటూ సీఎం ప్రశించారు. మదురాంతకం ఉపఎనిక ప్రచారంలో పాల్గొన విజయ్.. ఈ కేసు గత డీఎంకే ప్రభుత్వ హయాంలోనే వెలుగులోకి వచ్చిందని, అయితే ఆ కేసును, దాని పూర్వాపరాలను ప్లాన్ ప్రకారమే దాచిపెట్టారని ఆరోపించారు. స్టాలిన్ సర్.. నోరు విప్పండి. ఈ విషయంలో అనాడీఎంకేతో పొత్తు పెట్టుకుని మౌనంగా ఉంటారా?' అంటూ ప్రశించారు. మహిళల భద్రత కోసం తామే పనిచేస్తునామని డీఎంకే చేస్తున ప్రచారాని కూడా విజయ్ విమర్శించారు. వీరమణి ఎంతోమంది యువతుల జీవితాలను నాశనం చేశారని ఆరోపిస్తూ.. ప్రస్తుతం ఆయన జైలులో ఉనప్పటికీ డీఎంకే, అనాడీఎంకే ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశల వర్షం కురిపించారు. 2025 అక్టోబర్‌లో ఓ స్వచ్ఛంద సంస్థకు గుర్తుతెలియని వ్యక్తి పెన్‌డ్రైవ్, లేఖ అందజేయడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అందులో ఓ బాలికపై లైంగిక దాడికి సంబంధించిన వీడియో ఉందని పేర్కొంటూ వీరమణి పేరు ప్రస్తావించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# 'పండగల సీజన్‌లో బంగారం కొనొద్దు'.. ప్రధాని మోదీ విజ్ఞప్తి ఫలిస్తుందా?

దీపావళి వంటి కీలక పండగల నేపథ్యంలో ప్రధాని పిలుపునకు ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇరాన్ యుద్ధం కారణంగా ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతున నేపథ్యంలో, 2026 మే నెలలో మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. తాజాగా సెప్టెంబర్‌లోనూ ఆయన ఇదే విషయాని గుర్తుచేశారు. భారత్ తన అవసరాలకు సంబంధించి అత్యధిక శాతం బంగారాని దిగుమతుల ద్వారానే పొందుతోంది. 2026 రెండో త్రైమాసికంలో దేశీయ సరఫరాలో 82 శాతం దిగుమతుల నుంచే లభించింది. దీనివల్ల డాలర్ల రూపంలో చెల్లింపులు పెరిగి, సుమారు 780 నుంచి 785 బిలియన్ డాలర్లుగా ఉన ఫారెక్స్ నిల్వలపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రధాని విజ్ఞప్తి ప్రభావం ఇప్పటికే కొంతమేర కనిపిస్తోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అనవసర కొనుగోళ్లు తగ్గినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా బంగారం అమ్మకాల పరిమాణం సుమారు 15 శాతం మేర తగ్గింది. వినియోగదారులు ఎక్కువగా తేలికపాటి ఆభరణాలను ఎంచుకోవడం లేదా పాత బంగారాని మార్చుకోవడం వంటి పద్ధతులకు మొగ్గు చూపుతునారు. పండగల సమయంలో బంగారం కొనుగోలు చేయడం అనేది సంప్రదాయం, భావోద్వేగాలతో ముడిపడి ఉంటుందని గ్రోత్‌వైన్ క్యాపిటల్ నిపుణుడు శుభమ్ గుప్తా అభిప్రాయపడ్డారు. ఇప్పటికే తగినంత బంగారం ఉనవారు ఈసారి లాంఛనంగా కొద్ది మొత్తంలో కొనుగోలు చేయడం మేలని ఆయన సూచించారు.

# పోలీసులు భయాన్ని కాదు భరోసా కల్పించాలి

పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 521 మంది నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు కానిస్టేబుళ్ల దీక్షాంత్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత హాజరుకాగా, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు కానిస్టేబుళ్లే వెన్నెముక అని అన్నారు. దీక్షాంత్ పరేడ్ కేవలం ఒక పరేడ్ మాత్రమే కాదని, శిక్షణార్థి నుంచి బాధ్యతాయుతమైన పోలీసు సిబ్బందిగా మారే కీలక ఘట్టమని అన్నారు. క్రమశిక్షణ, సమన్వయం, ఆత్మవిశ్వాసం, విధి పట్ల అంకితభావాన్ని చాటిన నూతన కానిస్టేబుళ్లు ఇకపై ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని దిశా నిర్దేశం చేశారు. 6,100 కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీలో అనేక అడ్డంకులను అధిగమించి నియామకాలు చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు ఇచ్చే నెలవారీ స్టైపెండ్‌ను రూ. 4,500 నుంచి రూ. 12 వేలకు పెంచామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 21 శిక్షణా కేంద్రాల్లో సుమారు 5,800 మంది కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు, సాంకేతిక ఆధారిత నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి కొత్త సవాళ్లు పోలీసుల ముందున్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రిసవిత అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు కొత్త చట్టాలపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని సూచించారు. కాలానుగుణంగా.. పరిణతి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అలవర్చుకోవాలన్నారు. పోలీసు యూనిఫారంలో తన బిడ్డను చూడాలని, సమాజాన్ని రక్షించడంలో తమబిడ్డ కూడా ఒక బృహత్తర బాధ్యతను నిర్వహించేలా ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. పౌరుషాలకు, ప్రేమాభిమానాలకు, ప్రాణాలకు ప్రాణాలు ఫణంగా పెట్టె స్వభావం ఉన్న ఈ రాయలసీమ గడ్డపై.. 11వ బెటాలియన్ లో ఉన్నతమైన ఆశయాలతో, ప్రజల్లో రక్షణపై విశ్వాసాన్ని నపుతున్న సమగ్రమైన దీక్షణను అందిస్తున్న పోలీసు అధికారులకు సగర్వంగా అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు.

# హైదరాబాద్ జీపీఓ స్థాయిని తగ్గించొద్దు

ఆయన శనివారం లేఖ రాశారు. హైదరాబాద్ జీపీఓను గ్రూప్ 'ఏ' నుంచి గ్రూప్ 'బీ'కి మార్చడంతో పాటు, హైదరాబాద్ సిటీ డివిజన్‌లో విలీనం చేయాలని ఇటీవల వచ్చిన ప్రతిపాదన సరికాదంటూ ఒవైసీ తన లేఖలో ప్రస్తావించారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన ఈ సంస్థ హోదాను తగ్గించడం అన్యాయమని, ఏకపక్ష నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. జీపీఓ ఉద్యోగుల నుంచి తనకు అందిన వినతిపత్రాని కూడా ఈ లేఖకు జతపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీపీఓ ప్రాముఖ్యతను ఒవైసీ వివరించారు. "హైదరాబాద్ జీపీఓ అత్యధిక పనిభారం కలిగిన ముఖ్యమైన సంస్థ. హైదరాబాద్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలోని మొత్తం మెయిల్ కార్యకలాపాల్లో జీపీఓ వాటా గణనీయంగా ఉంది. దీని డెలివరీ పరిధి కూడా నిరంతరం విస్తరిస్తోంది. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఫిలాటెలిక్ బ్యూరో (తపాలా స్టాంపుల సేకరణ, పోస్టల్ చరిత్ర పరిశోధన) ఇక్కడే ఉంది" అని ఆయన పేర్కొనారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన ఈ చారిత్రక సంస్థకు మహానగరంలో ఎంతో ప్రాధాన్యత ఉందని, లక్షలాది మందికి తపాలా సేవలు అందిస్తోందని ఒవైసీ గుర్తుచేశారు. ప్రజల ప్రయోజనాలను, సంస్థ వారసత్వ గుర్తింపును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర మంత్రులు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జీపీఓ హోదా తగ్గింపు, విలీనం ప్రతిపాదనలను రద్దు చేసి, చీఫ్ పోస్ట్‌మాస్టర్ ఆధ్వర్యంలో స్వతంత్ర గ్రూప్ 'ఏ' సంస్థగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎనికలకు బీజేపీ వ్యూహరచన

కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ నాయకులు, బీజేపీ ఆల్ సెల్ జాతీయ కో-కోఆర్డినేటర్ యస్. విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎనికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహం, క్షేత్రస్థాయిలో పార్టీ బలాబలాలు, నాయకుల అభిప్రాయాలు, అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రతి గ్రామం, మండలంలో పార్టీకి అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ రూపొందిం చడంపై నేతలు దృష్టి సారించారు. కూటమి పార్టీలతో సమన్వయంతో ఎనికలను ఎదుర్కొనే అంశం సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. స్థానిక పరిస్థితులు, సామాజిక సమీకరణాలు, పార్టీ బలాని పరిగణనలోకి తీసుకుని పోటీ చేసే స్థానాలపై ప్రణాళిక రూపొందించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ప్రజల్లో మంచి పేరు, పార్టీ పట్ల నిబద్ధత, క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉన సమర్థులైన అభ్యర్థులను గుర్తించి ఎంపిక చేయాలని నిర్ణయించారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ శ్రేణుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా యస్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎనికలు పార్టీకి అత్యంత కీలకమని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమర్థవంతమైన ఎనికల వ్యూహాని అమలు చేయాలని అనారు.

# ఎన్నికల సంఘంపై విశ్వాసం కాపాడాలి

సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాల నిర్వహణపై ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తించాయని పేర్కొంటూ ఆయన ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల్లో ఉన్న భయాలను తొలగించాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. "గతంలో మేము మద్దతు తెలిపిన 'కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం-2023'ని ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో పునఃపరిశీలించాలి. ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) సభ్యులుగా ఉండే ముగ్గురు సభ్యుల నిష్పాక్షిక కమిటీ ద్వారానే కమిషనర్లను నియమించేలా చట్టసవరణ తీసుకురావాలి. పరీక్ష రాసే విద్యార్థే ఎగ్జామినర్‌ను ఎంచుకునే విధానం ఎంత నిజాయితీగా ఉన్నా ఆరోపణలకు తావిస్తుంది. కాబట్టి తటస్థ వ్యవస్థ ద్వారా నియామకాలు చేపడితేనే ఈసీపై ప్రజల్లో గౌరవం, విశ్వాసం పునరుద్ధరించబడతాయి" అని జగన్ స్పష్టం చేశారు.

# లెక్కలేనంత మంది వైసీపీ నేతలపై కేసులు పెట్టారు: అంబటి రాంబాబు

డీఎస్సీ అక్రమాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ నేతలు, కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుకు వినతిపత్రం అందించారు. ఘటనకు సంబంధం లేని వారిపై కూడా కేసులు పెట్టారని సీపీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ... లెక్కలేనంత మంది వైసీపీ నేతలపై కేసులు పెట్టారని అనారు. నిరసన సమయంలో పోలీసులు మితిమీరిన చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. విజయవాడలో మల్లాది విష్ణు ధరా చేస్తే ఆయనపై కోడిగుడ్లతో దాడి చేశారని... దాడి చేసిన వారిపై ఒక్క కేసు కూడా పెట్టలేదని మండిపడ్డారు.

# సంఘ్ పరివార్ దేశాని విభజిస్తోంది

తనకు ప్రకటించిన ఆర్యదాన్ ముహమ్మద్--2026 ఉత్తమ ప్రజా సేవకుడు పురస్కారాని స్వీకరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. నీలంబూర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రేవంత్‌రెడ్డి ఈ పురస్కారాని స్వీకరించారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున కార్యక్రమాలతోపాటు రేవంత్‌రెడ్డి నాయకత్వం, ప్రజాస్వామ్య విలువలపై ఆయన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పురస్కారాని ప్రదానం చేశారు. అవార్డు కింద రూ. లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందించారు.

అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది

ఈ పురస్కారం అందుకున అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను స్మరించుకునారు. ఐదు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ కోసం పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకునారని చెప్పారు. ఆయన పేరిట ఏర్పాటు చేసిన అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా ఉందనారు. కేరళం వెలుపల నుంచి ఈ పురస్కారానికి ఎంపికైన తొలి వ్యక్తిగా నిలవడం మరింత ప్రత్యేకమని చెప్పారు. స్వేచ్ఛ, లౌకికవాదం, రాజ్యాంగ విలువలను కాపాడటమే ఆర్యదాన్ ముహమ్మద్‌కు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందనారు. ఈ ఏడాది కేరళం అసెంబ్లీ ఎనికల్లో కాంగ్రెస్ సాధించిన విజయం కొత్త రాజకీయ గాలికి నాంది పలికిందని.. కేరళం నుంచి మొదలైన ఈ రాజకీయ గాలి దేశమంతా తుపానుగా మారాలని రేవంత్ పిలుపునిచ్చారు.

ఓటు హక్కును కాపాడాలి

దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, ఎనికల గుర్తుల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతునాయంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రేవంత్‌రెడ్డి పరోక్షంగా విమర్శలు చేశారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయతాలు జరుగుతునాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందనారు. తనకంటూ వ్యక్తిగత రాజకీయ ఆశలేవీ లేవన రేవంత్‌రెడ్డి.. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే తన ముందున ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ కేరళ నుంచి పార్లమెంట్‌కు ఎనిక కావడం తనకు ఈ రాష్ట్రంతో మరింత అనుబంధాని కలి?పంచిందనారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-2026' అవార్డును స్వీకరించారు. కేరళం రాష్ట్రంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి ఈ అవార్డును అందుకునారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యదాన్ ముహమ్మద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తునానని అనారు. ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు కేరళం వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిని కావడం మరింత గౌరవంగా భావిస్తునానని పేర్కొనారు. "నేను కేరళం వచ్చిన ప్రతిసారి ఎంతో ఆత్మీయ స్వాగతం లభించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగిన భారత్ జోడో యాత్ర కోసం ఇక్కడికి వచ్చాను. అసెంబ్లీ ఎనికల సమయంలో కూడా ఇక్కడికి వచ్చాను. కేరళం నాకు ఎంతో ఆత్మీయమైనది. కేరళం ప్రజలు లౌకికవాదానికి కట్టుబడి ఉనందుకు కృతజ్ఞతలు. ఆర్యదాన్ ముహమ్మద్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారు. కేరళం రాజకీయాల్లో ఆయన ఒక చాణక్యుడిలా ఉండేవారు" అని రేవంత్ రెడ్డి పేర్కొనారు. ఆర్యదాన్ ముహమ్మద్ నిలంబూర్, కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ఒక మహావృక్షంలా ఉండేవారని గుర్తుచేశారు. ఆయన తన జీవితమంతా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆర్యదాన్ స్ఫూర్తితో మనమంతా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్యదాన్ షౌకత్, కేరళం మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొనారు. గ్రోత్ ఫౌండేషన్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) వైస్ చైర్మన్ ఎస్.పి. టక్కర్, ఆర్థిక, ప్రణాళిక శాఖల ఉన్నతాధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం (టీఎస్‌డీపీఎస్)ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.

# పిక్సెల్స్ అయినా, పైపులైనా.. లక్ష్యం ఒక్కటే:

ఉత్తరాంధ్ర వరదలపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముంపు ప్రాంతాల్లో తీసుకుంటున్న పునరావాస చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐదు రోజులుగా వర్షాల కారణంగా చేపలవేటకు వెళ్లలేకపోయిన మత్స్యకారుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ ఎగువ, దిగువన మరో రెండు బ్యారేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రెండు బ్యారేజీల నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. పలు జిల్లాల్లో నివాస ప్రాంతాలు జలమయం కావడం, పంటల మునకపై సీఎస్ సాయిప్రసాద్ సహా ఉనతాధికారులతో సీఎం సమీక్ష. ముంపునకు గురైన ప్రాంతాల్లో పునరావాస చర్యలను సీఎం చంద్రబాబుకు వివరించిన అధికారులు. గత 5 రోజులుగా సముద్రంపై వేటకు వెళ్ల లేకపోయిన మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా 50 కేజీల బియ్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం. ఉత్తరాంధ్రలో నదీ ప్రవాహాలు, ముంపు పరిస్థితిని సీఎం దృష్టికి తెచ్చిన మంత్రి అచ్చెనాయుడు ఆయా జిల్లాల్లో రిజర్వాయర్లలో నీటి ప్రవాహాలను వివరించిన ఇరిగేషన్ అధికారులు. లిఫ్ట్ పనులు పూర్తి చేసి వంశధార నీటిని హీర మండలం రిజర్వాయర్లోకి తరలించాన ముఖ్యమంత్రి. పలు జిల్లాల్లో రిజర్వాయర్లను నింపేదుకు తీసుకున చర్యలపై అధికారులతో మాట్లాడిన సీఎం. కృష్ణానదిలో పైనుంచి ప్రవాహాలు లేవని... స్థానికంగా వస్తున వరదతో ప్రకాశం బ్యారేజ్ వద్ద నీళ్లు పెరిగాయని తెలిపిన అధికారులు. స్థానికంగా వస్తున వరదను పూర్తి స్థాయిలో నిల్వచేసుకునేందుకు పులిచింతల దిగువన, ప్రకాశం బ్యారేజ్ కు ఎగువన బ్యారేజ్ నిర్మాణం అవసరమన ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన, ప్రకాశం దిగువన రెండు బ్యారేజ్ లు కట్టేందుకు గతంలో చేసిన ప్రతిపాదనలను ముందుకు తీసుకువెళ్లాలని అధికారులకు సీఎం సూచన. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణంపై కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన ముఖ్యమంత్రి. అయితే, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం, సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించడం ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఆయన ప్రయతిస్తునారని రాజకీయ విశ్లేషకులు భావిస్తునారు. తన పాలనా ప్రాధాన్యతలు కాలానికి అనుగుణంగా మారతాయే తప్ప, ప్రజలకు సేవ చేయాలనే అసలు లక్ష్యం మాత్రం మారదని చంద్రబాబు తన స్పందన ద్వారా స్పష్టం చేశారు. పేదలకు పట్టాభిషేకంలో భాగంగా మరో ప్రతిష్ఠాత్మక ఘట్టానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. విజయవాడలో దశాబ్దాల క్రితం ఇచ్చిన ఎన్టీఆర్ పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం పంపిణీ చేయనున్నారు. ప్రతి ఎన్నికలోనూ విజయవాడలో ప్రధాన ఎన్నికల అజెండాగా మిగిలిపోతున్న ఇళ్ల పట్టాల సమస్యకు కూటమి సర్కార్ శాశ్వత పరిష్కారం చూపుతోంది. ఇటీవలే విశాఖలో పండుగ వాతావరణంలో రూ. 8874 కోట్ల విలువైన భూమిపై 28,445 కుటుంబాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను లబ్ధిదారులకు సీఎం అందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు విజయవాడలో రూ. 9800 కోట్ల విలువైన భూమిపై 24,057 కుటుంబాలకు రెగ్యులరైజేషన్ పట్టాలను పంపిణీ చేయనున్నారు. ఒక్కో కుటుంబానికి రమారమి రూ. 40-45 లక్షలకు వరకు లబ్ధి చేకూర్చేలా క్రమబద్ధీకరణ పట్టాలను ఇవ్వనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు, కృష్ణా జిల్లా పరిధిలోని గన్నవరం నియోజవర్గం పరిధిలోని మొత్తం 8 నియోజకవర్గాల్లోని 15 మండలాల్లో సంపూర్ణ హక్కులతో ఈ పట్టలను అందజేస్తారు. విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమం, విజయవాడ సెంట్రల్, గన్నవరం, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లోని లబ్ధిదారులకు, అలాగే విజయవాడ నగరంలోని 3 నియోజకవర్గాల పరిధిలోని కొండలపై నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలను అందిస్తూ లబ్ధిదారుల కలలను సీఎం చంద్రబాబు సాకారం చేయనున్నారు. క్రమబద్ధీకరణ పట్టాలిస్తే తమ ఇళ్లకు శాశ్వత భద్రత, భవిష్యత్తుకు భరోసా ఉంటుందని దశాబ్దాలుగా కొండ ప్రాంత నివాసితులు డిమాండ్ చేస్తోన్న విషయం విదితమే. ఇటీవల జరిగిన జిల్లా ప్రజా ప్రతినిధుల సమావేశంలోనూ ఇళ్ల పట్టాల రెగ్యులరైజేషన్‌పై ఎన్టీఆర్ జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాల కలను నిజం చేస్తూ 617 ఎకరాల్లోని 29.86 లక్షల చదరపు గజాల స్థలంపై సంపూర్ణ హక్కులను ప్రభుత్వం కల్పించనుంది. పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంపూర్ణ హక్కు కల్పిస్తూ రెగ్యులరైజేషన్ పట్టాలిస్తున్న భూముల మార్కెట్ విలువ సుమారు రూ. 24,297 కోట్లుగా ఉంటుందని అంచనా. సంపూర్ణ హక్కులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పంపిణీ చేయబోతోన్న పట్టాల ద్వారా బీసీలు 12093, ఓసీలు 6130, ఎస్సీలు 4546, ముస్లిం బీసీలు 955, ఎస్టీలు 333 కుటుంబాలకు లబ్ధిచూకూరనుంది.

నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల సంఖ్య:

విజయవాడ (తూర్పు) - 7990
విజయవాడ (పశ్చిమం) - 7465
విజయవాడ (సెంట్రల్) - 5815
గన్నవరం - 602
జగ్గయ్యపేట - 1135
మైలవరం - 981
నందిగామ - 54
తిరువూరు - 15

# అన్నమయ్య జిల్లాలో హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు రద్దు వెనుక మతలబు ఏంటి

అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని మూడు గ్రామాల పరిధిలో 18 నెలల క్రితం ప్రతిపాదించిన పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టును అర్ధాంతరంగా రద్దు చేస్తూ జీవో ఇవ్వడం ఏంటని భూమన ప్రశ్నించారు. అప్పట్లో పర్యావరణహిత ప్రాజెక్టుగా దీన్ని చెప్పుకున్న సీఎం చంద్రబాబు.. ఇప్పుడు మాత్రం అదే పర్యావరణ సమస్యల పేరు చెప్పి రద్దు చేయడం వెనుక కుట్ర దాగుందన్నారు. ఆ మతలబు ఏంటో బయటపెట్టాలని భూమన కరుణాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్త పారిశ్రామిక విధానం తెచ్చినట్లు కనిపిస్తోంది. ఆర్భాటంగా పరిశ్రమ వస్తుందని ఓ ప్రకటన ఇవ్వడం, చివరికి రద్దు చేయడం టీడీపీ ప్రభుత్వ కొత్త పెట్టుబడి విధానంలా కనిపిస్తోంది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా ఈ కొత్త విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తోంది. సరిగ్గా 18 నెలల క్రితం ఈ ప్రభుత్వం.. 10,300 కోట్ల తో అన్నమయ్య జిల్లా నందలూరు మండలం చింతకుంట పాలెం, మంటపం పల్లె, కొమ్మూరు గ్రామాల్లో పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు గతేడాది ఫిబ్రవరి 7న జీవో ఇచ్చింది. దీని ద్వారా దాదాపు 3 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, పర్యావరణ సహిత విద్యుత్ ఉత్పత్తి చేస్తామని ప్రకటించింది. కానీ నిన్న అర్ధరాత్రి ఈ ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్లు ఓ జీవో విడుదల చేసింది. అంటే 10, 300 కోట్ల ప్రతిపాదిత ప్రాజెక్టును రద్దు చేస్తూ అర్ధరాత్రి 2 గంటలకు చీకటి జీవో ఇచ్చారు. గతంలో మొదటి జీవో ఇచ్చినప్పుడు రాయలసీమకు తలమానికమని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పుడు మాత్రం అర్ధరాత్రి ఈ ప్రాజెక్టును మాయం చేసింది. పర్యావరణ సమస్యలు ఉన్నాయి, టైగర్ జోన్ సున్నిత ప్రాంతం కాబట్టి సమస్యలు ఉన్నాయని చెప్పి ఇప్పుడు ఈ ప్రాజెక్టు రద్దు చేశారు. కుందేళ్లు కూడా తిరగని చిట్టడవి, తొండలు, పావురాళ్లకు ఆవాసమైన ప్రాంతంలో ఈ ప్రాజెక్టు ఉంది. అనుమతులు ఇచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు పర్యావరణ సమతౌల్యం దెబ్బతీస్తోందని తెలియదా ? పోలవరం, శ్రీశైలం, భాక్రా నంగల్ వంటి ప్రాజెక్టులే అన్ని అనుమతులతో నిర్మించారు. కానీ పర్యావరణ సమతౌల్యత లేదని తెలిసినా ప్రాజెక్టు మొదలుపెట్టి చివరికి రద్దు చేసింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సృష్టికర్త లోకేష్ పాలసీల వల్ల రాష్ట్రానికి నష్టమే జరుగుతోంది, వారి విధానాల వల్ల రాష్ట్రం నుంచి కంపెనీలు తరలిపోతున్నాయి. ఈ ఏడాది జూన్, జులైలో టాటా ఇంగాట్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్టు ఒడిశాకు తరలిపోయింది. వెబ్ సోల్ అనే కంపెనీ పశ్చిమ బెంగాల్ కు తరలిపోయింది. ఇంకా ఎన్నో కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. మీ అనాలోచిత నిర్ణయాల వల్లే కంపెనీలు ఇతర రాష్ట్రాలు తరలిపోతున్నాయి. ఇవన్నీ మీ కమిషన్లకు భయపడి తరలిపోతున్నాయా లేక ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా తేలాల్సి ఉంది. విశాఖలో జరిగిన పార్ట్ నర్ షిప్ సమ్మిట్ లో పత్రికా ప్రకటనలు, రీల్స్ కోసమే పనికొస్తున్నాయే తప్ప ఆచరణలో ఏ భారీ ప్రాజెక్టూ రావడం లేదు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల ఆకర్షణ కోసమంటూ లోకేష్ విదేశాల్లో తిరగడం, భారీ ప్రాజెక్టులు తరలివస్తున్నాయని చెప్పడం చూస్తున్నాం. కానీ అన్నమయ్య జిల్లాలో గతంలో తెస్తామని చెప్పిన పంప్డ్ హైడ్రో ప్రాజెక్టును ఎందుకు రద్దు చేశారో అసలు కారణాలు చెప్పాలి. ఇది దేశంలోనే గొప్ప ప్రాజెక్టు, 3 వేల ఉద్యోగాలు తెస్తామని గొప్పలు చెప్పి ఇప్పుడు ఎందుకు రద్దు చేయాల్సి వచ్చింది. అంటే ప్రాజెక్టు ప్రకటనకు ముందుగా పూర్తి వివరాలు ప్రజల ముందు పెట్టాలన్న ఇంగితం మీకు లేకుండా పోతోంది.

# ఆధార్ కార్డుతో మద్యంషాపు లైసెన్సుకు అప్లై చేసుకోవచ్చు

కేటాయింపుల్లో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు. మద్యాన్ని కల్తీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలని ప్రయత్నించినవారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, ఎక్సైజ్ సురక్షా యాప్ లో మద్యం బాటిల్ ను స్కాన్ చేసి.. దాని పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునన్నారు. వైసీపీ హయాంలో మద్యం పాలసీని పూర్తిగా అవినీతిమయం చేశారని ఆరోపించిన మంత్రి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 80 శాతం కొత్త బ్రాండ్లను తీసుకొచ్చామని తెలిపారు. ఆల్కహాల్ తక్కువగా ఉండే మద్యాన్ని ప్రమోట్ చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని, దానిపైనే దృష్టి సారించామని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీని తీసుకువచ్చామని, ఇకపై కల్తీలకు తావులేకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సిండికేట్లు లేకుండా చేస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మద్యం షాపుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారని తెలిపారు. శనివారం విశాఖపట్నంలో ఉత్తరాంధ్ర ఎక్సైజ్ శాఖ అధికారులతో మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పర్మిట్ రూమ్స్‌కు అనుమతి ఇస్తున్నామని తెలిపారు. అన్‌ఆథరైజ్డ్ షాపులను అనుమతించమని పేర్కొన్నారు. మద్యం షాపులన్నీ ట్రాకింగ్ మెథడ్‌లో పంపిణీ చేస్తామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ గతంలో ఆరోపణలు చేశారని.. ఈ నేపథ్యంలో సురక్ష యాప్ ద్వారా ట్రాక్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. గతంలో పాలసీ మొత్తం అవినీతిమయమని అన్నారు. టాప్ బ్రాండ్స్ మాత్రం అనుమతి ఇస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యమే తమకు ముఖ్యమని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. 3,562 మద్యం షాపులకు టెండర్స్ పిలిచామని చెప్పారు. 2,929 మద్యం షాపులు రెన్యువల్ చేసుకున్నారని అన్నారు. 804 షాపులు నోటిఫై చేస్తున్నామని వివరించారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అప్లికేషన్స్ స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 5వ తేదీన డ్రా తీస్తామని పేర్కొన్నారు. 2014 - 19లో టీడీపీ ప్రభుత్వం మద్యం విధానంలో మంచి పాలసీ చేశామని గుర్తు చేశారు. అయితే 2019 -24 మధ్య ఏమీ జరిగిందో అందరూ చూశారని అన్నారు. పాత షాపుల గడువు ముగియడటంతో మళ్లీ మద్యం నూతన విధానం తీసుకొచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఒక షాపునకు నాలుగు కంటే తక్కువ అప్లికేషన్లు వస్తే ఆటోమేటిక్‌గా రద్దు అవుతుందని ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా వెల్లడించారు. ఎక్సైజ్ కొత్త పాలసీని కేబినెట్ ప్రతిపాదించిందని గుర్తు చేశారు. కొన్ని షాపులు రెన్యువల్ చేశామని.. కానీ మిగిలిన వాటికి టెండర్స్ పిలిచామని చెప్పారు. మద్యం షాపు కోసం దరఖాస్తు చేసుకునే అప్లికేషన్ ఫీజు రూ. 3 లక్షలు పెట్టామన్నారు. అక్టోబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీస్తామని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. కొనుగోలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోలు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదు

మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ ప్రజల తీర్పును గౌరవించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని కేటీఆర్ అనారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రజల్లోకి రాకపోయినా గల్లీ గల్లీలో ఆయన పాటలు వినిపిస్తునాయని పేర్కొనారు. కేసీఆర్ హయాంలో రైతులు నాట్లు వేసే సమయానికే రైతుబంధు డబ్బులు ఖాతాల్లో పడేవని కేటీఆర్ చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటివరకు మూడుసార్లు రైతుబంధు ఇవ్వలేదని ఆరోపించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలతో పాటు హామీలనీ అమలు చేస్తామని చెప్పి ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని భావించారని కేటీఆర్ అనారు. కానీ పరిస్థితి 'అన వస్త్రానికి పోతే ఉన వస్త్రం పోయినట్లు' తయారైందని వ్యాఖ్యానించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించిన నాయకుడు కనిపించకుండా పోయారని ఎద్దేవా చేశారు. 2028 ఎనికల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 28 నుంచి చేపట్టే పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. చాలా కాలం తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ థియేటర్‌లో సినిమా చూడనునారు. నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్లో తెరకెక్కిన లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ 'ది ప్యారడైజ్'ను శనివారం రాత్రి వీక్షించబోతునట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. నాని తనకు ఇష్టమైన నటుల్లో ఒకరని పేర్కొనారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా ఈ విషయాని పంచుకునారు. సినిమా విజయం సాధించిన నేపథ్యంలో చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గోదావరిఖని బ్యాక్‌డ్రాప్‌లో రూపుదిద్దుకున ఈ చిత్రంలో కేటీఆర్ థియేటర్‌కు వెళ్లడానికి కేవలం సినిమాపై ఉన ఇష్టమే కాకుండా, మరొక ప్రధాన కారణం కూడా ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఈ సినిమాలో ప్రియదర్శి పోషించిన 'ఎమ్మెల్యే శంకరన' పాత్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోకడలను, ఆయన శైలిని పోలి ఉందనే టాక్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కథను కీలక మలుపు తిప్పే ఈ పాత్ర చుట్టూనే గత కొని రోజులుగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండటంతో.. కేటీఆర్ ఈ సినిమాను స్వయంగా చూసేందుకు సిద్ధమవడం ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. రిజర్వాయర్లను నింపాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం లేఖను రాశారు. ఇప్పటికైనా కళ్లు తెరచి , చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం లాభం లేదని పేర్కొన్నారు.

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 27-09-2026

## రూ.2 కోట్లతో ఆయకట్టు పునరుద్ధరణ పనులు: ఎమ్మెల్యే మాధవి



**విజయనగరం ప్రతినిధి సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :** నెలిమర్ల నియోజకవర్గంలో రూ.2 కోట్లతో వివిధ ఆయకట్టు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే మాధవి తెలిపారు. పూసపాటి రేగ మండలం ఎల్.పి.పాలెం నుంచి చింతపల్లి వరకు రూ.18.50 లక్షలతో కాలువను శుభ్రపరిచి, ఆయకట్టులు, అవసరమైన గేట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.దీంతో పంట పొలాలకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జలధార-జలహారతిలో చెరువుల పునరుద్ధరణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపునకు కృషి చేస్తామన్నారు.

## విజయనగరం: ఈతకెళ్లి ముగ్గురు చిన్నారుల మృతి



**విజయనగరం ప్రతినిధి సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :** విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం బుదరాయవలసలో విషాదం చోటుచేసుకుంది. ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు.శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సమయంలో ఊర్లో ఉన్న చెరువుకు ఈతకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు.విగతజీవులుగా పడి ఉన్న బిడ్డలను చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. పోలీసులకు సమాచారం అందింది.

## అమ్మవారిపేట గ్రామంలో స్వచ్ఛ రతం కార్యక్రమం...

### ఎంపీడీవో సల్మాన్ రాజ్..



**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :** బుక్కరాయసముద్రం మండలం రెడ్డి పల్లి గ్రామ పంచాయతీ లోని అమ్మవారి పేట గ్రామం లో స్వచ్ఛ రథం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ప్రభుత్వం వారు తీసుకొని వచ్చిన దసరా ధమాకా ఆఫర్ గురుంచి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా గ్రామ ప్రజలు ఎవరైనా 10 కేజీల కంటే ఎక్కువ పొడి చెత్త స్వచ్ఛ రథం కు అందిస్తే వారికి ఆ పొడి చెత్త విలువ చేసే వస్తువులు ఇవ్వడం తో పాటు ఒక కూపన్ ఇవ్వడం జరుగుతుంది అంతే కాకా దసరా పండుగ సందర్భంగా లక్కీ డిప్ ద్వారా 3 విజేతలను ఎంపిక చేసిన వారికి ఉచితంగా ప్రైజెస్ కూడా అందించబడును.ఈరోజు ఈ కార్యక్రమం కు ఎంపిడిఓ సల్మాన్ రాజ్ ,పంచాయతీ అభివృద్ధి అధికారి హాజరు అయ్యి ప్రజలకు దసరా ధమాకా పై ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం.

## డాక్టర్ అంబికా వీక్షిత్ జన్మదిన వేడుకలు.. వృద్ధులు, వికలాంగులకు అన్నదానం



**బుక్కరాయసముద్రం: ఆరుణభూమి న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తనయుడు, అంబికా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ అంబికా వీక్షిత్ జన్మదినం సందర్భంగా బుక్కరాయ సముద్రంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువుకట్టపై ఉన్న వృద్ధులకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బుక్కరాయసముద్రం టీడీపీ నాయకులు గొట్లూరు సురేష్, గొట్లూరు నరేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా పేదలకు, వృద్ధులకు అన్నదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గత మూడు రోజులు కురిసిన భారీ వర్షం వల్ల

### పెంకుటిల్లు ధ్వంసం



**జి ,మాడుగుల, సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :యువతరం న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా, జి మాడుగుల మండలం, వంజరి పంచాయితీ, అడ్డతీగల గ్రామంలో గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షం కారణంగా పాంగి చిన్నారావు ఇల్లు మంగళవారం రోజు రాత్రి సుమారు 10 గంటల సమయంలో కూలిపోవడం జరిగింది. ఇటీవల బంగాళాఖాతం అల్పపీడనం ద్రోని ప్రభావం వల్ల అల్లూరి సీతారామ రాజు జిల్లాలో విపరీత భారీ వర్షాలు కురవడంతో అడ్డతీగల గ్రామంలో నివసిస్తున్న పాంగి చిన్నారావు ఇంట్లో ఊటనీరు ఉబ్బుకడంతో మట్టి గోడ పునాది పూర్తిగా తడిసిపోవడంతో చిన్నారావు ఇల్లు కూలిపోవడం జరిగింది. ఇంటిలో ఉన్న సామాన్లు, నిత్యవసర సరుకులు, ధాన్యం బస్సులు, పూర్తిగా వర్షంలో తడిసిపోగా 12 గురు మంది కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితుల్లో హుటాహుటిన పక్క ఇంట్లో తలదాచుకోవడం జరిగింది. ఇప్పుడు తినడానికి ఆహారం లేక , కప్పుకోవడానికి దుప్పటి వస్త్రాలు లేక, కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు లోను అవుతున్నారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక గ్రామస్తులు కోరారు. సంగతి తెలిసిన మరుక్షణమే పంచాయతీలోంచి కొంతమంది పెద్దలు టిడిపి యువ నాయకులు చిరంజీవి నాయుడు కొంతమంది యూత్ కలిసి ?1000 ఆర్థిక సహాయం కుటుంబానికి ఇవ్వడం జరిగింది. మరుసటి రోజు మాజీ సూపర్ సర్పంచ్ కాను, పాంగి. గిరిబాబు, పిసా సెక్రటరీ వంతల దేవదాస్, ఘటన స్థలానికి చేరుకుని నిత్య అవసర సరుకులు, కొంత ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఘటన స్థలానికి చేరుకున్న స్టీమ్ అందరు కూడా ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే వంజరి సచివాలయం టు కి చెందిన వీఆర్వో ఘటన స్థలానికి చేరుకొని పరీక్షించి అధికారులకు సమాచారాన్ని చేరువ చేయడం జరిగింది. ఈ సంగతి వెంటనే కలెక్టర్ మేడం గారు నష్టపోయిన కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ఘటన స్థలానికి చేరుకున్న స్టీమ్ అందరు కూడా విన్నపించడం జరిగింది.

## చెన్నంపల్లి గ్రామంలో గార్డెన్ సెర్చ్ ఆకస్మిక తనిఖీలు

### సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో





**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :**బుక్కరాయసముద్రం మండలం సమస్యాత్మక గ్రామమైన చెన్నంపల్లి లోపోలీసుల ఆకస్మిక తనిఖీలతో గార్డెన్ సెర్చ్ పరిసరాల్లో సందడి గార్డెన్ పరిసరాల్లో సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందస్తు సమాచారం లేకుండా చేపట్టిన ఈ తనిఖీలతో గార్డెన్‌లో కొంతసేపు సందడి నెలకొంది. గార్డెన్ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గార్డెన్ సెర్చ్ వచ్చిన వ్యక్తుల కదలికలను పోలీసులు గమనిస్తూ, అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులు, వస్తువులు, కార్యకలాపాలపై ఆరా తీశారు. గార్డెన్ సెర్చ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భద్రతా చర్యల్లో భాగంగానే తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు తనిఖీలను కొనసాగించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బహిరంగ ప్రదేశాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని సీఐ సుబ్బరాయుడు తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసుల ఆకస్మిక తనిఖీలతో గార్డెన్ సెర్చ్ పరిసరాల్లో భద్రతపై ప్రజల్లో అవగాహన పెరిగింది.

## కర్నూలులో డ్రోన్ సోలార్ టెక్నాలజీ లైవ్

### డెమాన్‌స్ట్రేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం ڇ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి, టి.జి. భరత్




**విజయనగరం ప్రతినిధి సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :**కర్నూలులోని శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి మెమోరియల్ పార్క్, కిసాన్ ఘాట్ వద్ద ఆధునిక డ్రోన్ మరియు సోలార్ టెక్నాలజీపై లైవ్ ప్రొడక్ట్ డెమాన్‌స్ట్రేషన్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ పార్ట్‌నర్‌గా అఖిల్ కంప్యూటర్స్, సపోర్టింగ్ పార్ట్‌నర్‌గా రెడింగ్టన్ లిమిటెడ్ -- ఆంధ్రప్రదేశ్, టెక్నాలజీ పార్ట్‌నర్‌గా గరుడ ఏరోస్పేస్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ టి.జి. భరత్ ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం ڇ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి, ముఖ్య అతిథిగా హాజరై డ్రోన్ మరియు సోలార్ ఉత్పత్తుల ప్రదర్శనను వీక్షించారు. కార్యక్రమంలో అఖిల్ కంప్యూటర్స్‌కు చెందిన కిశోర్ , రెడింగ్టన్ లిమిటెడ్ -- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్. కేశవనాథ్ అలాగే ఆర్ఎస్ఎస్ కర్నూలు టౌన్ అధ్యక్షులు గొరంట్ల రమణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గరుడ ఏరోస్పేస్ లిమిటెడ్‌కు చెందిన ఆధునిక డ్రోన్ సొల్యూషన్స్‌ను ప్రత్యక్షంగా ప్రదర్శించి, వాటి పనితీరు, వినియోగ విధానం మరియు వివిధ రంగాల్లో వాటి ఉపయోగాలను వివరించారు.వ్యవసాయ రంగంలో పంటల పర్యవేక్షణ, వ్యవసాయ స్ప్రేయింగ్, ప్రభుత్వ రంగంలో సర్వేలు మరియు పర్యవేక్షణ, విపత్తుల సమయంలో పరిస్థితుల అంచనా, పరిశ్రమలు, మైనింగ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో డ్రోన్ టెక్నాలజీ ద్వారా అందుబాటులోకి వచ్చే అవకాశాలను కార్యక్రమంలో వివరించారు. సోలార్ ఉత్పత్తుల ప్రదర్శన డ్రోన్ టెక్నాలజీతో పాటు సోలార్ ఉత్పత్తులు మరియు సోలార్ ఆధారిత పరిష్కారాలను కూడా ప్రదర్శించి, వాటి పనితీరు మరియు వినియోగ విధానంపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. పునరుత్పాదక ఇంధన వనరుల ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో సోలార్ టెక్నాలజీ ద్వారా విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, వివిధ వ్యాపార మరియు సంస్థాగత అవసరాలకు అందుబాటులో ఉన్న పరిష్కారాలను ఈ సందర్భంగా పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో రెడింగ్టన్ లిమిటెడ్ -- ఆంధ్రప్రదేశ్ సపోర్టింగ్ పార్ట్‌నర్‌గా కీలకంగా పాల్గొంది. అఖిల్ కంప్యూటర్స్ మరియు గరుడ ఏరోస్పేస్ మధ్య సమన్వయంతో పాటు, ఆధునిక టెక్నాలజీ ఉత్పత్తులను వివిధ కస్టమర్ మరియు బిజినెస్ సెగ్మెంట్లకు చేరువ చేయడంలో రెడింగ్టన్ సహకారం అందించింది. డ్రోన్ మరియు సోలార్ వంటి అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ప్రభుత్వ విభాగాలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగం, విద్యా సంస్థలు మరియు వ్యాపార భాగస్వాములకు పరిచయం చేయడం ద్వారా కొత్త టెక్నాలజీ అవగాహనతో పాటు భవిష్యత్ వ్యాపార అవకాశాలకు మార్గం సుగమం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది.ఈ కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ విభాగాల ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, విద్యా సంస్థల ప్రతినిధులు, వ్యాపార భాగస్వాములు మరియు టెక్నాలజీపై ఆసక్తి ఉన్న పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఆర్గనైజింగ్ పార్ట్‌నర్ గ అఖిల్ కంప్యూటర్స్,సపోర్టింగ్ పార్ట్‌నర్ గ రెడింగ్టన్ లిమిటెడ్ ,ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ పార్ట్‌నర్గ గరుడ ఏరోస్పేస్ లిమిటెడ్ పాల్గొన్నాయి.

## అత్యంత వైభవంగా శ్రీ విజయ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు: ధర్మకర్త బంగారు లక్ష్మి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సాగిన 'ఉడుపురాట' మహోత్సవం



**ఉత్తరాంధ్ర ప్రతినిధి,సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :**విశాఖపట్నం మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి యున్న శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి ఆలయం లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా సాగు తున్నాయి ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి అంకిత భావం పర్యవేక్షణలో ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి 'ఉడుపురాట' మహో త్సవాన్ని అత్యంత ఘనం గా నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా నరసింగరావు-నళిని లక్ష్మణ రెడ్డి-లక్ష్మీ దంపతులచే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, రక్షాసూత్రధారణ ఉడుపురాట వంటి విశేష పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు పరిసర గ్రామాల ఆరాధ్యదైవం ఆధ్యాత్మిక సంబరం ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి మాట్లాడుతూ మధురవాడ పరిసర 14 గ్రామాల ప్రజల ఆరాధ్యదేవత అయిన శ్రీ విజయ దుర్గా దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను ప్రతి ఏటా ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి చూసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు ఉత్సవాల కాలంలో అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నామని ముఖ్యంగా విశేష అఖండ దీపారాధన, అన్న సమా రాధన ఘటాల ఊరేగింపు కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వ హించనున్నట్లు వివరించారు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పసుపు- కుంకుమలు, చీరలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారని బంగారు లక్ష్మి తెలియ జేశారు.భక్తులు - ప్రముఖులు ధర్మకర్త బంగారు లక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ మహోత్సవంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, తెంటు మాధవి, భరణ్, కౌశిక్, కార్తికేయ చురుగ్గా పాల్గొన్నారు అలాగే స్థానిక ప్రముఖ నాయకులు పోతిన శ్రీనివాసు, వంకాయల మారుతి ప్రసాద్, పిల్లా సూరిబాబు, పిల్లా కృష్ణ మూర్తి పాత్రుడు, బెల్లాన పాపారావు, సబ్బవరపు రవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ బంగారు లక్ష్మి , కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, అమ్మవారి తీర్థప్రసాదాలు అంద జేశారు భక్తులంతా అమ్మ వారిని దర్శించుకుని ఆధ్యాత్మిక తన్మయత్వం చెందారు.

## విమాన శిక్షణా సంస్థతో యువతకు ఉపాధి - కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**కోడుమూరు సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :** కర్నూలు ఎయిర్ పోర్టులో ఓరియంట్ ఫ్లైట్ ఏవియేషన్ అకాడమీ ద్వారా యువతకు విమానయానం రంగంలో నూతన ఉపాధి అవకాశాలు కలుగుతాయని , అదేవిధంగా విమానయాన రంగ అభివృద్ధికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు కర్నూలు ఎయిర్ పోర్టులో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ప్రారంభం చేశారు. ఈ ట్రైనింగ్ సెంటర్ తో కర్నూలు జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాల్లో ఉన్న యువతకు విమానయాన రంగంలో ఉపాధి లభించడంతోపాటు, విమానయాన అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీ.జీ .భరత్, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాడు నాగరాజు లు మాట్లాడుతూ విమాన శిక్షణ సంస్థను కర్నూలు ఎయిర్ పోర్టులో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఇది రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ప్రముఖమైన పాత్ర పోషిస్తుందని వారు అన్నారు. అదేవిధంగా కర్నూలు ప్రాంతంలోని వాతావరణ పరిస్థితులు విమాన శిక్షణకు అనుకూలంగా ఉన్నాయన్నారు. విద్యార్థులు కేవలం విమాన శిక్షణ మాత్రమే కాకుండా నైతిక క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. కర్నూలు విమానాశ్రయంలో నైట్ లాండింగ్ సదుపాయం కల్పించాలని, రాత్రి వేళలో విమానాల రాకపోకలకు అవకాశం కల్పిస్తే కర్నూలు విమానాశ్రయ కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు దోహదపడుతుందని వారు కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని కోరారు. అదేవిధంగా కర్నూలు విమానాశ్రయాన్ని మరింత ఆధునికంగా ప్రత్యేక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని కోరారు. హైదరాబాద్ బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా ఓర్వకల్లు ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ నోడుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఓర్వకల్లు ప్రాంతంలో పారిశ్రామిక , విమానయాన రంగాల అభివృద్ధితో స్థానికంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని తద్వారా ప్రజల జీవన ప్రమాణం మెరుగుపడతాయని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి , పాణ్యం పత్తికొండ, కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరు చరిత , కే.ఇ. శ్యాం బాబు, బొగ్గుల దస్తగిరి ఓరియంటల్ అకాడమీ చైర్మన్ ఆనంద్ జాకబ్ వర్గీస్, పలువురు ప్రజా ప్రతినిధులు , విమానయాన సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మేము భూమి కొట్టేసి ఉంటే చూపించండి మీకే రాసిస్తాం.


### వైకాపా విమర్శలు రాజకీయ లబ్ధి కోసమే
### స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే
### ఆరోపణలు చేస్తున్నారన్న టీడీపీ నేతలు
### మచ్చలేని నాయకుడు వలసల రామకృష్ణ డోన్ లో
### సెంటు స్థలం లేని ఆయనపై నిందలా




**ప్రతినిధి సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ నాయకులు విమర్శించారు.వైకాపా పాలనలో డోన్‌లో భూకబ్జాలు,మద్యం మాఫియా తదితర అసాంఘిక కార్యకలాపాలు సాగిన విషయం ప్రజలకు తెలుసని అన్నారు.మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అప్పుడప్పుడూ డోన్‌కు వచ్చి హడావుడిగా విమర్శలు చేసి వెళ్లడం తప్ప ప్రజా సమస్యలపై నిలకడగా స్పందించడం లేదని పేర్కొన్నారు.స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశాల్లో టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత పాలనలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కూడా సరిగా కల్పించలేదని ఆరోపించారు.టీడీపీ ప్రభుత్వ హయాంలో రహదారులు, తాగునీరు,ఆసుపత్రులు,వంతెనలు తదితర అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అభివృద్ధిపై విమర్శలు చేసే ముందు గతంలో తాము చేసిన పనులపై వైకాపా నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చిన్నమల్కాపురం దుబ్బ రామాంజనేయులు మాట్లాడుతూ టిడిపి నాయకుడు వలసల రామకృష్ణ,వెంకటంపల్లె శ్రీనివాసులు యాదవ్‌లపై వైకాపా నాయకుడు బద్దల రాజ్‌కుమార్ చేసిన విమర్శలను తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.1983 నుండి తెలుగుదేశం పార్టీలో బీఎల్ఓ గా సేవలు అందిస్తున్నరాని అలాంటి నాయకున్ని విమర్శించే హక్కు బద్దల రాజ్‌కుమార్‌కు లేదని అన్నారు.రామకృష్ణ ఎంతో నిజాయితీపరుడని,1990 నుండి కాలినడకన తిరుగుతూ ప్రజలకు సేవ చేస్తున్నారే తప్ప,తన స్వార్థం కోసం ఒక్క సెంట్ పొలం కూడా సంపాదించుకోలేదని తెలిపారు.ఆయన నిస్వార్థమైన,మచ్చలేని నాయకుడని కొనియాడారు.?గత వైకాపా పాలన దుర్యోధన పాలనలా సాగిందని విమర్శించిన ఆయన,తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ నీతి,నిజాయితీలతో కూడిన పాలనకే కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. నీతివంతమైన నాయకులపై అసత్య విమర్శలు చేయడం తగదని ఈ సందర్భంగా హితవు పలికారు. టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మిద్దెపల్లె గోవిందు కన్నపకుంట గోవింద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల వారీగా ఎన్ని నిధులు కేటాయించారు,ఏ పనులు చేశారనే అంశంపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. యూనిటీ ఇన్‌ఛార్జ్ కామగాని కుంట్ల బాలు మాట్లాడుతూ గోరుకల్లు వద్ద పైప్‌లైన్ నిర్మాణంతో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని చెప్పారు.రోడ్లు,ఆసుపత్రులు,వంతెనలు,తాగునీటి ప్రాజెక్టులపై వైకాపా చేస్తున్న ఆరోపణలు వాస్తవ విరుద్ధమని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేసి తమ బలాన్ని నిరూపించుకోవాలని వైకాపా నాయకులకు సవాల్ చేశారు.ఎక్స్ సర్పంచ్ యాపదిన్నె రంగన్న, మల్లెంపల్లె మాజీ సర్పంచ్ జయన్న యాదవ్,తదితరులు మాట్లాడుతూ టీడీపీ నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదన్నారు.రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని,అభివృద్ధిపై చర్చకు రావాలని సూచించారు.ఈ సమావేశంలో సీసం గుంతల గోవింద,గోసానిపల్లె ఎల్ఐసి శ్రీరాములు వలసల సుధాకర్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో టీడీపీ జెండాలు ఎగరాలి.








### పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్.

**తుగ్గలి,సెప్టెంబర్ 26ఆరుణభూమి న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తుగ్గలి మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండాలు ఎగరాలని ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి టీడీపీ అభ్యర్థుల విజయానికి సైనికుల్లా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన తుగ్గలిలో టీడీపీ మండల కన్వీనర్ రాంపల్లి తిరుపాల్ నాయుడు అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్‌కు గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జెడ్పీటీసీ వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమని అన్నారు. ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను తాము మర్చిపోలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే గత సర్పంచ్ ఎన్నికల సమయంలో కౌంటింగ్‌లో జరిగిన మోసాలను కూడా మర్చిపోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజల తీర్పుతో టీడీపీ సత్తా ఏమిటో చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. టీడీపీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్‌ను త్వరలో మంత్రి హోదాలో చూడబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, టిడిపి నాయకులు మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి, మాజీ జడ్పీటిసి వరలక్ష్మి, మాజీ ఎంపీపీ గురుస్వామి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, అప్పా వేణుగోపాల్, టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్, వెంకట్రామ చౌదరి, రాంపురం మల్లయ్య, చక్రపాణి, పగిడిరాయి ఎర్ర మీసాల సుంకయ్య, మసాలా శీను, ఎద్దులదొడ్డి శ్రీనివాస్ గౌడ్ దిగువ చింతల కొండ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

Aruna Bhumi Telugu Daily
RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 27-09-2026

# ఎమ్మిగనూరులో విద్యార్థి సంఘాల బ్లాక్మెయిల్ దందాలను అరికట్టాలి

- విక్టరీ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు చాంద్ బాషా
- పట్టణంలో పగటిపూట కోచింగ్ సెంటర్ నడపాలన్న వీరి అనుమతి తప్పనిసరి
- కష్టపడి సాధించిన నవోదయ సీట్లు నిలబడాలన్న వీరిని ప్రసన్నం చేసుకోవాల్సిందే
- సోమవారం వస్తే వారి స్వలాభం కోసం కలెక్టర్ ఆఫీసులో దర్శనం ఇస్తారు
- వారానికి ఒకసారైనా కోచింగ్ సెంటర్ దగ్గరికి వచ్చి నానా హంగామా చేయడం వీరికే చెల్లు

**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :**వీరు పేరుకే రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శులు కానీ వీరి ప్రతాపం ఎమ్మిగనూరుకే పరిమితం. వీరి సంఘంలో పట్టుమని పదిమంది సభ్యులు కూడా ఉండరు. ఇద్దరో ముగ్గురో కలిసి ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని వారే రాష్ట్ర బాధ్యులుగా లెటర్ ప్యాడ్ ప్రింట్ చేయించుకుని దానిపై అధికారులకు ఫిర్యాదులు చేస్తూ బ్లాక్మెయిల్ దందాలకు పాల్పడుతున్నారని నవోదయ విక్టరీ అకాడమీ యాజమాన్యం దబారి అబ్దుల్ రసూల్, దబారి అక్బర్ భాష తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, ఎవరినైనా ప్రశ్నించవచ్చు కానీ వారిని ఎవరైనా ప్రశ్నిస్తే అప్రతిష్టపాలు చేస్తారు. కొట్టంలో క్లాసులు నడిపితే ఎటువంటి వసతులు లేవు అంటారు, అన్ని వసతులతో బిల్డింగ్ లో క్లాసులు నిర్వహిస్తే వీరి కళ్లకు మంట. వీరి గురించి బహిరంగంగా చెప్పాలంటే అందరికీ భయం. వీరు ఎవరి నియంత్రణలో ఉండరు. వీరికి వీరే బాసులు అన్నమాట. వారే బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎం శేఖర్ నాయుడు మరియు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్. వీరు అక్టోబర్లో అధికారులకు ఫిర్యాదు చేసి ఎమ్మిగనూరులోని నవోదయ కోచింగ్ సెంటర్లకు బ్లాక్మెయిల్ చేసి అందిన కాటికి దోచుకున్నారు. మళ్ళీ నవోదయ ఫలితాలు వచ్చిన తర్వాత మరల బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించారు. వారి బ్లాక్ మెయిల్ కు లొంగక పోవడం వల్ల విద్యార్థుల సీట్లను క్యాన్సిల్ చేయించిన విషయం అందరికీ తెలిసిందే. వారు బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు అడిగినా విషయాలన్ని రికార్డయి ఉన్నాయి మరియు ఫోన్ పే ఆధారాలు కూడా ఉన్నాయి. ఎమ్మిగనూరులో కోచింగ్ సెంటర్ నడుపుకోవాలి అంటే వీళ్లకు మామూళ్లు ఇచ్చి తీరాలి. ఇప్పుడు మరో మంచి విద్యార్థి సంఘమ్ ఎస్ఎఫ్ఐ ని కూడా చెడు సలహాలు ఇచ్చి వీరి మార్గాన నడిపించి దానిని కూడా భ్రష్టు పట్టిస్తున్నారు.మేము అతి తక్కువ ఫీజు తో ఎంతోమంది గ్రామీణ పేద విద్యార్థులకు నవోదయ సీట్లు సాధింపజేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాము. సీటు రాని వారికి కూడా చక్కటి పునాదిని వేస్తున్నామనే విషయం అందరికీ తెలిసిందే. కర్నూలు జిల్లాలోనే కాక ఇతర జిల్లాలలో కూడా మాకు మంచి పేరు ఉండటం వల్ల ఎక్కడెక్కడ నుంచో ఒక నెల లేదా రెండు నెలల కోచింగ్ కొరకు వారు చదివే పాఠశాలల్లో ఆబ్సెంట్ వేయించుకుని తల్లిదండ్రులు తమ పూర్తి బాధ్యతతో ఇక్కడ చేర్చడానికి వస్తారు. ఇక్కడ మూసేస్తే కర్నూలు, నంద్యాల, ఆదోని, కోడుమూరు, గద్వాల, అనంతపురం హిందూపురం, పాణ్యం, బనగానపల్లె, తిరుపతి వంటి పట్టణాలలో చేర్పిస్తారు. రెండు నెలల కోచింగ్ పూర్తయిన తర్వాత తిరిగి తమ పిల్లలను పాఠశాలలకు పంపుతారు. వారి పిల్లలకు సీటు వస్తే భవిష్యత్తు బాగుంటుందని తాము కూడా నగరాలకు వలసకు వెళ్లి బతకవచ్చని వారి ఆశ. మాకు ఉన్న ఈ మంచి పేరును చెడగొడితే ఎంత అడిగినా ఇస్తారని



ఈ ఘాతుకానికి పాల్పడుతున్నారు. మేము కోచింగ్ మాత్రమే ఇస్తాము. వారి పిల్లలు ఎక్కడ చదువుతున్నారో మాకు అవసరం లేదు. పట్టణంలో 10కి పైగా జిల్లాలో 70కి పైగా మరియు రాష్ట్రంలో లెక్కలేనన్ని నవోదయ కోచింగ్ సెంటర్లు పగటిపూట కోచింగ్ చెబుతున్నా కూడా, వాటి జోలికి వెళ్లరు. నవోదయకు బ్రాండ్ గా ఉన్న ఎమ్మిగనూరు పేరును దిగజార్చడానికే వీరి ప్రయత్నం. గతంలో కొన్ని సంఘాల వారు ఏమ్మిగనూరుకే తలమానికంగా ఉన్న ప్రగతి ఎడ్యుకేషనల్ అకాడమీని కూడా ఇలాగే బ్లాక్మెయిల్ చేయడం వల్ల వారు కోచింగ్ సెంటర్ ని మూసివేశారు. ఇప్పుడు ఎంతోమంది డీఎస్సీ కోచింగ్ కొరకు కర్నూలుకు, ఆవనిగడ్డకు వెళ్తున్నారు. జిల్లా కలెక్టర్ గారు స్పందించి వీరిపై తగు చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో వీరిని ఆదర్శంగా తీసుకుని యువత చెడు మార్గాన నడవకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ సమావేశంలో కంబగిరి స్వామి, వికాస్, ఉపేంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమను ప్రపంచ ఉద్యానవన హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

నంద్యాల జిల్లాలో రు.986.63 కోట్లతో ఉద్యానవన అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ

15 క్లస్టర్లు.. 309 ఆర్‌బికేలు.. 44,640 హెక్టార్ల అదనపు విస్తీర్ణ అభివృద్ధి

3 ఏళ్లలో ఉద్యాన ఉత్పత్తి, రైతుల ఆదాయం పెంపునకు ప్రత్యేక ప్రణాళిక

జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



**నంద్యాల ప్రతినిధి సెప్టెంబరు 26 ఆరుణభూమి న్యూస్ :**రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పోటీపడగలిగే ప్రపంచ స్థాయి ఉద్యానవన ఉత్పత్తుల కేంద్రంగా అభివృద్ధి చేయడమే 'రాయలసీమ హార్టికల్చర్ హబ్' ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ శనివారం తెలిపారు. ఉద్యానవన, నీటిపారుదల, రోడ్లు-భవనాలు, రవాణా తదితర శాఖల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, ఉద్యాన ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీతత్వాన్ని పెంపొందించడం, పంటల అనంతర నిర్వహణ, శీతల గిడ్డంగులు, రవాణా, ప్రాసెసింగ్, మార్కెటింగ్ మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా ఉద్యాన రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యాలని జేసీ వివరించారు.నంద్యాల జిల్లాలో రు. 986.63 కోట్లతో సమగ్ర ప్రణాళిక నంద్యాల జిల్లాలో రాయలసీమ ఇంటిగ్రేటెడ్ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద 15 క్లస్టర్లను 309 రైతు సేవా కేంద్రాల పరిధిలో అభివృద్ధి చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టు అంచనా వ్యయం రు.986.63 కోట్లు కాగా, ప్రధానంగా ఉద్యాన విస్తీర్ణం పెంపు, పంటల అనంతర నిర్వహణ , మార్కెట్ మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉద్యానవన విస్తీర్ణానికి అదనంగా 44,640 హెక్టార్లను అభివృద్ధి చేసి, మొత్తం ఉద్యానవన విస్తీర్ణాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో సుమారు 3,19,441 మంది రైతులకు ప్రయోజనం చేకూరేలా కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఉత్పత్తి 18.36 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 44.60 లక్షల టన్నులకు ప్రతిపాదిత అభివృద్ధి చర్యలన్నీ అమలులోకి వస్తే నంద్యాల జిల్లాలో ఉద్యాన ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశం ఉందని జేసీ తెలిపారు. ప్రస్తుతం సుమారు 18.36 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్న ఉత్పత్తి 44.60 లక్షల మెట్రిక్ టన్నులకు చేరేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అదేవిధంగా, జిల్లాలో ఉద్యాన రంగం ద్వారా ప్రస్తుతం ఉన్న స్థూల విలువ జోడింపు రు.5,806.33 కోట్ల నుంచి మూడు సంవత్సరాల్లో సుమారు రు.10,396 కోట్లకు పెంచే లక్ష్యంతో ప్రతిపాదిత కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల సుమారు రు.4,589 కోట్ల అదనపు జీవీఏ సమకూరే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**మూడు దశల్లో 15 క్లస్టర్ల అభివృద్ధి**

నంద్యాల జిల్లాలోని 15 క్లస్టర్లను మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో బనగానపల్లె, మహానంది, నందికొట్కూరు, చాగలమర్రి, ఆత్మకూరు, ప్యాపిలి -× క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. రెండో దశలో ధోన్-××, ఆళ్లగడ్డ, జూపాడుబంగ్లా, నంద్యాల, కోయిలకుంట్ల క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. మూడో దశలో పీపులీ-××, డోన్-×, బేతంచెర్ల, పాణ్యం-గడివేముల క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ మూడు దశల్లో మొత్తం 465 గ్రామాలు, 309 రైతు సేవా కేంద్రాలు ఈ ప్రణాళిక పరిధిలోకి వస్తాయని జాయింట్ కలెక్టర్ వివరించారు. రైతుల భాగస్వామ్యంతో ప్రణాళిక అమలు హార్టికల్చర్ హబ్ కార్యక్రమంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించి, వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 2,000 నుంచి 2,500 మంది రైతులను సమీకరించి, ప్రతి క్లస్టర్‌కు మూడు బస్సుల చొప్పున మొత్తం 45 బస్సుల ద్వారా రైతులను కార్యక్రమాలకు తరలించేలా ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాన్ని లైవ్ ప్రసారం ద్వారా ఒకేసారి రైతులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు, పంటల అనంతర నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్, కోల్డ్‌చెయిన్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా ఉద్యాన రంగాన్ని రైతులకు మరింత లాభదాయకంగా మార్చే దిశగా సమగ్ర చర్యలు చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పేర్కొన్నారు.

# అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించా

రైతులు, వ్యవసాయ కూలీలను తక్షణమే ఆదుకోవాలి: సీపీఎం

**పెద్దవడుగూరు, సెప్టెంబర్ 26 : ఆరుణభూమి న్యూస్ :**అనంతపురం జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దవడుగూరులో జీపు జాతా నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రధాన ప్రాంతం నుంచి ప్రారంభమైన జీపు జాతా క్రిష్టిపాడు, బూర్నాకుంట, ముప్పాల, గుత్తి, లక్ష్మంపల్లి, అవులంపల్లి, వీరాపురం, కొత్తపల్లి తదితర గ్రామాల మీదుగా సాగింది. ఆయా గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు లేక పంటలు ఎండిపోవడం, పెట్టుబడులు తిరిగి రాకపోవడం, వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడం వంటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరంగయ్య, రామిరెడ్డి, మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో 31 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎండిపోయిన పంట పొలాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాలను అంచనా వేసి రైతులకు తగిన పరిహారం అందించాలని కోరారు.

**రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి**

అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలని నాయకులు కోరారు. జిల్లా అభివృద్ధి, రైతాంగ సంక్షేమం కోసం రూ.20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పంటల బీమా పరిహారం అందించాలని కోరారు. సాగు చేయలేని మెట్ట ప్రాంత రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయడంతో పాటు, రైతు ఆత్మహత్యలతో కుటుంబాలను కోల్పోయిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని కోరారు.

**రబీ సాగుకు ఉచితంగా విత్తనాలు**

రానున్న రబీ సీజన్‌లో రైతులకు పప్పుశెనగతో పాటు అవసరమైన ఇతర విత్తనాలను 100 శాతం సబ్సిడీపై అందించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. వర్షాభావం కారణంగా నష్టపోయిన పండ్ల తోటల రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలని కోరారు.

**ఉపాధి హామీ పనులు పెంచాలి**

కరువు పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల నుంచి వ్యవసాయ కూలీలు వలస వెళ్లకుండా ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని నాయకులు కోరారు. రోజువారీ




కూలిని రూ.600కు పెంచడంతో పాటు కరువు భృతి కింద ప్రతి కుటుంబానికి నెలకు రూ.10 వేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు కూడా పంట నష్టపరిహారం, బీమా ప్రయోజనాలు పొందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. 28న కలెక్టరేట్ వద్ద మహాధర్నా , వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న అనంతపురం కలెక్టరేట్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జగన్మోహన్ రెడ్డి, పెద్దపప్పూరు మండల కార్యదర్శి కుల్లాయప్ప, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజారాంరెడ్డి, మండల అధ్యక్షుడు మద్దిలేటి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కృష్ణ, నారాయణ, రంగస్వామి, ఆదినారాయణ, సత్యనారాయణ, గోపాల్, శివకృష్ణ, సీపీఎం నాయకులు గొడ్డలి రాయుడు, దిమ్మగుడి, చాకలి శంకర, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# సమాజపు కట్టుబాట్లను దాటి, కన్నతండ్రిపై తమకున్న అనంతమైన ప్రేమను చాటుకున్న ఇద్దరు కూతుళ్ల

హృదయవిదారక, స్ఫూర్తిదాయక దృశ్యం.

**భద్రాద్రి సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం గ్రామంలో ఈ హృదయాలను కదిలించే ఘటన చోటుచేసుకుంది. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఉద్యోగిగా పనిచేస్తున్న దొడ్డ రాజశేఖర్ రెడ్డి (సంతోష్ రెడ్డి) అకస్మాత్తుగా బాత్రూంలో కాలుజారి కింద పడటంతో తలకు తీవ్ర గాయమై, వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. కంటికి రెప్పలా కాపాడిన తండ్రి ఇక లేడనే వార్త ఆ కుటుంబాన్ని తీరని శోకంలో ముంచేసింది. ఆయనకు భార్య నాగశ్రీ, ఇద్దరు కూతుళ్లు ప్రతిమ, ప్రణీత ఉన్నారు. ఇద్దరు ఆడపిల్లలూ ఉద్యోగరీత్యా ఒకరు అమెరికాలో, మరొకరు చెన్నైలో స్థిరపడ్డారు. సాధారణంగా అంతిమ సంస్కారాలు, తలకొరివి పెట్టడం వంటి క్రతువులు కుమారులు మాత్రమే చేయాలనే పురాతన నమ్మకం సమాజంలో బలంగా ఉంది. కానీ, ఆ కట్టుబాట్లను పక్కన పెట్టి, కొడుకులు లేరనే వెలితి రానివ్వకుండా ఈ ఇద్దరు కూతుళ్లు





తామే ముందుకొచ్చారు. సుదూర ప్రాంతాల నుండి కన్నీటితో పరుగున వచ్చిన ఆ ఇద్దరు ఆడబిడ్డలు, తమ తండ్రి పార్థివదేహాన్ని మోస్తూ అంతిమయాత్రలో నడిచారు. శ్మశానవాటికలో సంప్రదాయబద్ధంగా తండ్రి చితికి తలకొరివి పెట్టి కన్నీటి వీడ్కోలు పలికారు. కూతుళ్లు కన్నీరుమున్నీరవుతూ తండ్రికి చివరి కర్మలు నిర్వహిస్తున్న దృశ్యం అక్కడ చేరిన బంధువులను, గ్రామస్తులను తీవ్ర భావోద్వేగానికి గురిచేసింది. "ఆడపిల్లలు కేవలం బాధ్యత మాత్రమే కాదు... కన్నతండ్రికి ముక్తిని ప్రసాదించే వారసులు కూడా" అని నిరూపించిన ఈ ఇద్దరు కూతుళ్ల ధైర్యాన్ని, తండ్రిపై ఉన్న అమితమైన ప్రేమను గ్రామస్తులు అభినందించారు.

# నర్సాపురం లో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు



**రుద్రవరం సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :**రుద్రవరం మండలం నర్సాపురం ఒకటో సెంటర్ లో శనివారం అంగన్వాడి ఉత్సవాలు నిర్వహించారు అంగన్వాడి టీచర్ జి సునీత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో తల్లులకు ఇచ్చే ఆహారంలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు తల్లులు పిల్లలు తినే పోషక ఆహారం గురించి అందులో ప్రోటీన్ ఐరన్ ఉండే ఆహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు అనంతరం పాఠాలు అంగన్వాడి సెంటర్లలో పొందుతున్న సేవలు గురించి తల్లులు వారి అభిప్రాయాలను వివరించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది ఆయా కేంద్రాల టీచర్లు ఆయలు తల్లులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు






**అమడగూరు, సెప్టెంబర్ 26: ఆరుణభూమి న్యూస్ :** మండల పరిధిలోని చినపానిపల్లి, ఆకులవారిపల్లి, అమడగూరు సెక్టార్ లోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించడం వల్ల శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. అలాగే తల్లులకు పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, కార్యకర్తలు, స్వాతి,స్వర్ణ అరుణమ్మ,ప్రమీల,ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై గుంతలతో వాహనదారులకు ఇబ్బందులు



**కోడుమూరు సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :** కర్నూలు బళ్ళారి ప్రధాన రహదారిలో పెంచికలపాడు గ్రామం నుంచి ప్యాలకుర్తి గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారులపై అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల కారణంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కర్నూలు కోడుమూరు ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదాల సంఖ్య బాగా పెరిగిపోయాయి. పదుల సంఖ్యలో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణాలు వాహనదారులు అతివేగం, నిర్లక్ష్యం, కారణమైతే రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు మరొక కారణంగా మారుతున్నాయి. చీకటిలో అయితే ద్విచక్ర వాహనదారులకు సరిగా కనబడక ప్రమాదాలకు గుంతలు ఆలవాలంగా మారాయి. కర్నూలు నాగలాపురం వరకు ఇటీవల కాలంలో నూతన రహదారిని వేశారు. ప్యాలకుర్తి నుంచి పెంచికలపాడు గ్రామాల మధ్య ఉన్న గుంతలను మాత్రం అధికారులు పూడ్చలేదనే విమర్శలు వాహనదారుల నుంచి వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్యాలకుర్తి నుంచి పెంచికలపాడు గ్రామాల మధ్య ఏర్పడ్డ గుంతలను, దెబ్బతిన్న రహదారిని బాగు చేసి వాహనదారులకు, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని సంబంధిత శాఖల అధికారులను మరియు ప్రజాప్రతినిధులను వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# పేదల సర్వేకు నో.. పెద్దల సర్వేకు ఓకే

రీ-సర్వే కోసం రైతుల ఎదురుచూపులు..

డోన్ రెవెన్యూ అధికారుల తీరుపై ఆరోపణలు.




**(డోన్ ప్రతినిధి సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :డోన్:** రీ-సర్వేలో తమ భూమి విస్తీర్ణం తగ్గిందని,సర్వే కోసం దరఖాస్తు చేసుకుని రుసుము చెల్లించినా అధికారులు స్పందించడం లేదని డోన్ మండలానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లను సంప్రదించినా సర్వేకు రావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇదే సమయంలో గ్రామాల్లో పలువురు రైతులు డబ్బున్న వారి భూములకు సర్వేలు వెంటనే జరుగుతున్నాయి.. మా భూముల సర్వేలకు మాత్రం ఎందుకు రావడం లేదు? అంటూ బహిరంగంగా చర్చించుకుంటున్నారని తెలిపారు.ఈ వ్యవహారంపై మండల సర్వేయర్‌ను మీడియా ప్రతినిధులు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించినా స్పందించలేదని పేర్కొన్నారు. మరోవైపు రెవెన్యూ కార్యాలయంలో ఓ వీఆర్వో ప్రభావం చూపుతూ తనకు అనుకూలమైన భూములకు మాత్రమే సర్వేలు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూముల విషయంలోనూ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు కాగితాలకే పరిమితమవుతున్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. ల సమస్యలపై అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న రీ-సర్వేలను పూర్తి చేయాలని,సర్వేల్లో పారదర్శకత పాటించాలని రైతులు,స్థానికులు కోరుతున్నారు. సర్వేలకు సంబంధించిన ఫిర్యాదులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాలికల సదనంలో మేజిస్ట్రేట్ ఆకస్మిక తనిఖీ:

చిన్నారుల సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



**భద్రాద్రి, సెప్టెంబర్ 26 ఆరుణభూమి న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురం బాలికల సదనాన్ని శనివారం మణుగూరు మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారుల సంక్షేమం, భద్రతకు నిర్వాహకులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీల్లో భాగంగా మేజిస్ట్రేట్ సదనంలోని గదులు, వంటగది, ఆవరణ, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. అక్కడ కల్పిస్తున్న పరిశుభ్రత, వసతి సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులతో కాసేపు ముచ్చటించిన ఆయన... భోజనం, వైద్యం, విద్య, తాగునీరు, భద్రత సక్రమంగా అందుతున్నాయా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఆరా తీశారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన వైద్య పరీక్షలను సకాలంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.

**ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి:**


చిన్నారులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మేజిస్ట్రేట్ సూచించారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిర్వాహకులు, సంబంధిత అధికారులు లేదా న్యాయ సేవా సంస్థల దృష్టికి తీసుకురావచ్చని... బాలల హక్కుల పరిరక్షణకు న్యాయ సేవా సంస్థలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. సదనంలో చిన్నారులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాలన్నారు. అనంతరం బాలికలకు మేజిస్ట్రేట్ స్వయంగా భోజన పదార్థాలను వడ్డించి, ఆహార నాణ్యతను, రుచిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సదనం చైల్డ్ వెల్ఫేర్ అధికారిణి దీప్తి రాణి, న్యాయవాది అంకం సర్వేశ్, లీగల్ సెల్ కోఆర్డినేటర్ రవీందర్, సదనం అసిస్టెంట్ కుమారి, కోర్టు కానిస్టేబుల్ బుచ్చిబాబు, హోంగార్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌తో తొలి టెస్టు.. ఇంగ్లండ్ 823



ముల్తాన్: టెస్టు ఫార్మాట్‌లో వన్డే తరహా ఆటతీరుతో విజృంభించిన ఇంగ్లండ్ జట్టు పలు రికార్డులను బద్దలు కొట్టింది. పాకిస్తాన్ బౌలింగ్‌ను తుత్తునియలు చేస్తూ... హ్యారీ బ్రూక్ (322 బంతుల్లో 317బీ 29 ఫోర్లు, 3 సిక్సర్లు) ట్రిపుల్ సెంచరీ, జో రూట్ (375 బంతుల్లో 262బీ 17 ఫోర్లు) డబుల్ సెంచరీతో చెలరేగారు. ఫలితంగా ముల్తాన్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 823/7 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. టెస్టు క్రికెట్ చరిత్రలో నాలుగో అత్యధిక స్కోరును తమ పేరిట లిఖించుకున్న ఇంగ్లండ్ జట్టు... పలు రికార్డులు ఖాతాలో వేసుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 492/3తో గురువారం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ జట్టు... నాలుగో రోజు 49 ఓవర్లు మాత్రమే బ్యాటింగ్ చేసి 331 పరుగులు రాబట్టింది. ఈ క్రమంలో రూట్, బ్రూక్ నాలుగో వికెట్‌కు 454 పరుగులు జోడించి కొత్త ప్రపంచ రికార్డు సృష్టించారు. అంతేకాకుండా ఇంగ్లండ్ తరఫున ఏ వికెట్‌కైనా అత్యధిక భాగస్వామ్యం నమోదు చేశారు. మొదట రూట్ డబుల్ సెంచరీ పూర్తి చేసుకోగా... కాసేపటికే బ్రూక్ ద్విశతకం ఖాతాలో వేసుకున్నాడు. ఆ తర్వాత మరింత ధాటిగా ఆడిన బ్రూక్ వరుస బౌండరీలతో రెచ్చిపోయాడు. పాక్ బౌలర్లు ఎంత ప్రయత్నించినా ఈ జోడీని విడదీయలేకపోగా... బ్రూక్ 310 బంతుల్లో టెస్టు కెరీర్‌లో తొలి ట్రిపుల్ సెంచరీ అందుకున్నాడు. గ్రాహం గూచ్ తర్వాత (1990లోబీ భారత్‌పై) ట్రిపుల్ సెంచరీ బాదిన ఇంగ్లండ్ క్రికెటర్‌గా బ్రూక్ నిలిచాడు. ఓవరాల్‌గా టెస్టు క్రికెట్‌లో ఇది 20వ అత్యధిక వ్యక్తిగత స్కోరు. పాకిస్తాన్ బౌలర్లలో ఆరుగురు 100 కంటే ఎక్కువ పరుగులు సమర్పించుకోవడం గమనార్హం. నసీమ్ షా, ఆయూబ్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం 267 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్తాన్ గురువారం ఆట ముగిసే సమయానికి 37 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. సల్మాన్ (49 బంతుల్లో 41 బ్యాటింగ్‌బీ 5 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా... షఫీఖ్ (0), షాన్ మసూద్ (11), బాబర్ ఆజమ్ (5), రిజ్వాన్ (10), ఆయూబ్ (25), షకీల్ (29) విఫలమయ్యారు. నేడు ఆటకు ఆఖరి రోజు. చేతిలో నాలుగు వికెట్లు ఉన్న పాకిస్తాన్... ప్రత్యర్థి స్కోరుకు ఇంకా 115 పరుగులు వెనుకబడి ఉంది. సల్మాన్‌తో పాటు ఆమేర్ జమాల్ (27 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు.

**బ్రూక్ 317 రూట్ 262**
**ముల్తాన్ టెస్టులో రికార్డుల దుమ్ము దులిపిన ఇంగ్లండ్**
**తొలి ఇన్నింగ్స్‌లో 823/7 డిక్లేర్డ్**
**బ్రూక్ ట్రిపుల్ సెంచరీ**
**రూట్ డబుల్ సెంచరీ**
**ఓటమి దిశగా పాకిస్తాన్**










ఇవీ రికార్డులు

4 టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది (823/7 డిక్లేర్డ్) నాలుగో అత్యధిక టీమ్ స్కోరు. గతంలో శ్రీలంక (1997లో భారత్‌పై 952/6 డిక్లేర్డ్), ఇంగ్లండ్ (1938లో ఆస్ట్రేలియాపై 903/7 డిక్లేర్డ్‌బీ 1930లో వెస్టిండీస్‌పై 849) ఎనిమిది వందల పైచిలుకు పరుగులు చేశాయి.


1 పాకిస్తాన్‌పై ఒక జట్టు చేసిన అత్యధిక పరుగులు ఇవే (823/7 డిక్లేర్డ్). 1958లో వెస్టిండీస్ చేసిన 790/3 డిక్లేర్డ్ రెండో స్థానంలో ఉంది. పాకిస్తాన్ గడ్డపై నమోదైన అత్యధిక స్కోరు కూడా ఇదే. 454 టెస్టు క్రికెట్‌లో నాలుగో వికెట్‌కు నమోదైన అత్యధిక భాగస్వామ్యం. 449 పరుగులతో ఆడమ్ వోజెస్, షాన్ మా, షాన్‌ర్‌ఖ్ష (ఆస్ట్రేలియాబీ 2015లో వెస్టిండీస్‌పై) పేరిట ఉన్న రికార్డును రూట్, బ్రూక్ బద్దలు కొట్టారు. 2 టెస్టు క్రికెట్ చరిత్రలో బ్రూక్‌ది రెండో వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ. 2008లో దక్షిణాఫ్రికాపై వీరేంద్ర సెహ్వాగ్ 278 బంతుల్లోనే ట్రిపుల్ సెంచరీ బాదగా... ఇప్పుడు బ్రూక్ 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.



## పోరాడి ఓడిన లక్ష్య సేన్

### కిరణ్ జార్జి, మాళవిక, ఆకర్షి కూడా అవుట్

### ఆర్క్‌టిక్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ



వాంటా (ఫిన్‌లాండ్): పారిస్ ఒలింపిక్స్ తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో భారత బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్య సేన్‌కు నిరాశ ఎదురైంది. ఆర్క్‌టిక్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 టోర్నీలో లక్ష్య సేన్ ప్రిక్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగాడు. తొలి రౌండ్‌లో ప్రత్యర్థి రస్‌ముస్ గెమ్కే (డెన్మార్క్) నుంచి 'వాకోవర్' దొరకడంతోపాటు లక్ష్య సేన్ నేరుగా ప్రిక్వార్టర్ ఫైనల్లో బరిలోకి దిగాడు. ఏడో సీడ్ చౌ టియెన్ చెన్ (చైనీస్ తైపీ)తో జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో లక్ష్య సేన్ 21-19, 18-21, 15-21తో ఓడిపోయాడు. 70 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లక్ష్య సేన్ తొలి గేమ్‌ను దక్కించుకున్నా... ఆ తర్వాత ప్రత్యర్థి దూకుడుకు జవాబివ్వలేకపోయాడు. మరో భారత ప్లేయర్ కిరణ్ జార్జి కథ కూడా ముగిసింది. ఐదో సీడ్ జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)తో జరిగిన మ్యాచ్‌లో కిరణ్ జార్జి 17-21, 8-21తో ఓటమి చవిచూశాడు. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో మాళవిక బన్సోద్ 15-21, 8-21తో ప్రపంచ మాజీ చాంపియన్ రచనోక్ ఇంతనోన్ (థాయ్‌లాండ్) చేతిలో... ఉన్నతి హుడా 10-21, 19-21తో మిచెల్లి లీ (కెనడా) చేతిలో... ఆకర్షి 9-21, 8-21తో హాన్ యువె (చైనా) చేతిలో పరాజయం పాలయ్యారు. మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ఆద్యా-సతీశ్ కుమార్ (భారత్) ద్వయం 12-21, 15-21తో చెంగ్ జింగ్-జాంగ్ చి (చైనా) జోడీ చేతిలో.. రుతుపర్ణ-శ్వేతాపర్ణ (భారత్) జంట 8-21, 10-21తో టాప్ సీడ్ లియు షెంగ్ షు-టాన్ నింగ్ (చైనా) ద్వయం చేతిలో ఓడిపోయాయి.

## రోహిత్ శర్మ అభిమానులకు బ్యాడ్ న్యూస్!



భారత క్రికెట్ జట్టు వచ్చే నెలలో ప్రాతిష్టత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తలపడేందుకు ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ పర్యటనలో భాగంగా ఆతిథ్య ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్ అమీతుమీ తెల్చుకోనుంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా జరగనున్న తొలి టెస్టుతో ఈ సిరీస్ ఆరంభం కానుంది. అయితే ఈ సిరీస్ ప్రారంభానికి ముందు టీమిండియాకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. తొలి టెస్టుకు భారత కెప్టెన్ రోహిత్ శర్మ దూరమయ్యే సూచనలు కన్పిస్తున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఒకదానికి రోహిత్ అందుబాటులో ఉండకపోవచ్చని ఓ బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. వ్యక్తిగత కారణాలతో రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అవసరమైతే తొలి రెండు టెస్టుల నుంచి కూడా హిట్‌మ్యాన్ తప్పుకునే అవకాశముందని పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. "ఆస్ట్రేలియాతో జరిగే టెస్టు సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఏదో ఒక టెస్టుకు రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాలతో దూరం కానున్నాడు. ఇప్పటికే తన నిర్ణయాన్ని బీసీసీఐకి అతడు తెలియజేశాడు. బోర్డు కూడా సానుకూలంగా స్పందించింది. అయితే రోహిత్ ఏ టెస్టుకు దూరమవుతాడన్నది ఇంకా క్లారిటీ లేదు. ఒకవేళ సిరీస్ ప్రారంభానికి ముందే వ్యక్తిగత సమస్య పరిష్కారమైతే రోహిత్ అన్ని టెస్టులు ఆడే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఈ విషయంపై ఓ స్పష్టత వస్తుందని" ఓ బీసీసీఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఒకవేళ రోహిత్ శర్మ దూరమైతే అతడి స్థానంలో బెంగాల్ కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్‌కు చోటు దక్కే అవకాశముంది. అభిమన్యు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో పరుగులు వరద పారిస్తున్నాడు.

## 'రంజీ' సమరానికి వేళాయె!

### దేశవాళీ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ టోర్నమెంట్

### టైటిల్ బరిలో 32 జట్లు

### ఈసారీ దూరంగా ఉండనున్న పలువురు భారత స్టార్స్

### గ్రూప్ 'బి'లో ఆంధ్ర, హైదరాబాద్

న్యూఢిల్లీ: దేశవాళీ ప్రతిష్టాత్మక క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీకి వేళైంది. నేటి నుంచి మొదలయ్యే ఈ టోర్నీలో 32 జట్లు నాలుగు గ్రూప్‌లుగా విడిపోయి పోటీ పడుతున్నాయి. టెస్టు సీజన్ కారణంగా భారత జట్టు ప్రధాన ఆటగాళ్లు రంజీ ట్రోఫీకి అందుబాటులో లేకపోగా... వర్ధమాన ఆటగాళ్లు కూడా వివిధ సిరీస్‌ల వల్ల సీజన్‌లో అన్నీ మ్యాచ్‌లు ఆడే పరిస్థితి లేదు. దీంతో సెలెక్టర్ల దృష్టిలో పడేందుకు కొత్తవాళ్లకు ఇదే సరైన అవకాశం. జాతీయ జట్టుకు ఎంపిక కావాలంటే దేశవాళీల్లో ఆడాల్సిందే అని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో... స్టార్ ప్లేయర్లు తప్ప మిగిలిన వాళ్లంతా వీలున్న సమయంలో ఈ టోర్నీలో పాల్గొననున్నారు. దేశవాళీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదనే కారణంతో శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌పై బోర్డు క్రమశిక్షణ చర్యలు తీసుకున్న నేపథ్యంలో... యువ ఆటగాళ్లు అందరూ రంజీ ట్రోఫీ ఆడేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. హైదరాబాద్, ఆంధ్ర జట్లు గ్రూప్ 'బి' నుంచి బరిలోకి దిగుతున్నాయి. ఐపీఎల్‌లో మెరుపులు మెరిపిస్తే చాలు జాతీయ జట్టుకు ఎంపికవొచ్చు అనే ఆలోచన ఆటగాళ్లకు రాకుండా... దేశవాళీల్లో రాణిస్తేనే టీమిండియా తలుపులు తెరుచుకుంటాయి అని బోర్డు సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో ప్లేయర్లు తమ శక్తియుక్తులను వాడేందుకు సిద్ధమయ్యారు. రంజీ సీజన్‌లోనే భారత జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టులు, ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఐదు టెస్టులు ఆడనున్న నేపథ్యంలో అసాధారణ ప్రదర్శన కనబరిస్తే టీమిండియా గడప తొక్కొచ్చు అనే ఆలోచన కూడా ప్లేయర్ల మదిలో ఉంది.

హైదరాబాద్ ఆకట్టుకునేనా?

గత ఏడాది బలహీన జట్లున్న ప్లేట్ గ్రూప్‌లో అదరగొట్టి ఎలైట్ డివిజన్‌కు అర్హత సాధించిన హైదరాబాద్ జట్టు పటిష్ట జట్లతో పోటీపడనుంది. టీమిండియా ఆటగాడు ఠాకూర్ తిలక్ వర్మ సారథిగా వ్యవహరించనున్నాడు. సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో నేడు ప్రారంభం కానున్న మ్యాచ్‌లో గుజరాత్‌తో హైదరాబాద్ తలపడనుంది. మరోవైపు నాగ్‌పూర్ వేదికగా విదర్భతో ఆంధ్ర జట్టు ఆడుతుంది. రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో జరగనున్న ఈ టోర్నీలో ప్రతి గ్రూప్‌లోని ఎనిమిది జట్లు... తక్కిన జట్లతో ఆడనున్నాయి.లీగ్ దశ ముగిశాక నాలుగు గ్రూపుల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన ఎనిమిది జట్లు నాకౌట్ దశ (క్వార్టర్ ఫైనల్స్)కు అర్హత పొందుతాయి. నేడు ప్రారంభం కానున్న లీగ్‌దశలో తొలి ఐదు లీగ్ మ్యాచ్‌లు నవంబర్ 16తో ముగుస్తాయి. ఆ తర్వాత రెండు నెలల విరామం తర్వాత చివరి రెండు లీగ్ మ్యాచ్‌లు జనవరి 23 నుంచి జరుగుతాయి. ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు నాలుగు క్వార్టర్ ఫైనల్స్‌ను నిర్వహిస్తారు. ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు రెండు సెమీఫైనల్స్ జరుగుతాయి. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2 వరకు జరిగే ఫైనల్‌తో రంజీ ట్రోఫీ సీజన్‌కు తెర పడుతుంది. డిఫెండింగ్ చాంపియన్ ముంబై జట్టు మరోసారి భారీ బలగంతో బరిలోకి దిగుతోంది. దేశవాళీ దిగ్గజంగా గుర్తింపు సాధించిన ముంబై జట్టుకు అజింక్య రహానే సారథ్యం వహించనుండగా... శ్రేయస్ అయ్యర్, పృథ్వీ షా కీలకం కానున్నారు. ఖాన్ బ్రదర్స్‌లో... ముషీర్ ఖాన్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా... సర్ఫరాజ్ ఖాన్ జాతీయ జట్టుకు ఎంపివడం ఖాయమే. ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌కు ముందు భారత 'ఎ' జట్టు అక్కడ పర్యటించనున్న నేపథ్యంలో ద్వితీయ శ్రేణి ఆటగాళ్లు కూడా పలు మ్యాచ్‌లకు దూరం కానున్నారు. ఈ నేపథ్యంలో నయా హీరోలు సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. జాతీయ జట్టుకు దూరమైన అజింక్యా రహానే, చతేశ్వర్ పుజారాతో పాటు... అడపా దడపా జట్టులోకి వచ్చి పోతున్న శ్రేయస్ అయ్యర్, గతంలో మెరుగైన ప్రదర్శన చేయలేక చోటు కోల్పోయిన ఆంధ్ర ఆటగాడు కోన శ్రీకర్ భరత్ వంటి వాళ్లు తిరిగి సత్తా చాటాలని చూస్తున్నారు. ఇక యశ్ ధుల్, సారాంశ్ జైన్, విద్వత్ కావేరప్ప, వైశాఖ్ విజయ్ కుమార్ వంటి వాళ్లు సెలెక్టర్ల దృష్టిలో పడేందుకు సమాయత్తమయ్యారు.



జట్ల వివరాలు

గ్రూప్ 'ఎ': ముంబై, బరోడా, మహారాష్ట్ర, ఒడిశా, జమ్మూ కశ్మీర్, సర్వీసెస్, మేఘాలయ, త్రిపుర.

గ్రూప్ 'బి': ఆంధ్ర, హైదరాబాద్, గుజరాత్, విదర్భ, రాజస్తాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, పుదుచ్చేరి.

గ్రూప్ 'సి': బెంగాల్, కర్ణాటక, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ, హరియాణా, బిహార్.

గ్రూప్ 'డి': తమిళనాడు, ఢిల్లీ, సౌరాష్ట్ర, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, చండీగఢ్, రైల్వేస్, అస్సాం.

ప్రైజ్‌మనీ ఎంతంటే...

విజేత: రూ. 5 కోట్లు

రన్నరప్: రూ. 3 కోట్లు

సెమీఫైనల్లో ఓడిన జట్లకు: రూ. 1 కోటి చొప్పున

మ్యాచ్ ఫీజు ఎంతంటే (తుది జట్టులో ఉన్న వారికి)

40 లేదా అంతకంటే ఎక్కువ రంజీ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లకు: రోజుకు రూ. 60 వేలు చొప్పున (రిజర్వ్ ప్లేయర్లకు: రూ. 30 వేలు చొప్పున)

21 నుంచి 40 రంజీ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లకు: రోజుకు రూ. 50 వేలు చొప్పున (రిజర్వ్ ప్లేయర్లకు: రూ. 25 వేలు చొప్పున)

1 నుంచి 20 రంజీ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లకు: రూ. 40 వేలు చొప్పున (రిజర్వ్ ప్లేయర్లకు: రూ. 20 వేలు చొప్పున).

# నాగ్, ఆమిర్ కాదు.. కూలీలో ఈ ఇద్దరు నెక్స్ట్ లెవెల్

**సింపుల్ గా కనిపించి సడెన్ గా షేడ్స్ మారిపోయే పాత్రలో రచిత రామ్ అదరగొట్టిందనే చెప్పాలి.**

**అయితే ట్విస్ట్ లు ఇప్పుడు చెప్పి స్పాయిలర్స్ ఇవ్వడం కరెక్ట్ కాదు.**




రజనీకాంత్ కూలీ సినిమాలో నలుగురు బడా స్టార్ నటులు ఉన్నారు. రజనీకాంత్, అక్కినేని నాగార్జున, బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్, కన్నడ హీరో ఉపేంద్ర. అయితే వీళ్ల నలుగురి కంటే సినిమాలో మరో ఇద్దరి పాత్రలు మాత్రం బాగా పండాయి. అవే సౌబిన్ సాహిర్, రచిత రామ్ పాత్రలు. వీళ్లకు పాత్రల పరంగా ఎక్కువ స్కోప్ దక్కింది. రన్ టైమ్, ట్విస్టులు కూడా వీళ్లపై ఎక్కువే ఉన్నాయి. మలయాళ సినిమా మంజుమ్మెల్ బాయ్స్ సినిమాతో సౌబిన్ సాహిర్ దగ్గరయ్యారు. అయితే ఈయనకు టాలెంట్ లో లోటు లేదు. చిన్న చిన్న బడ్జెట్ సినిమాలోతో ఫేమస్ అయ్యాడు. ఇక కూలీలో పాత్ర దక్కడంతో ఇతర ఆఫర్లు కూడా వదులుకున్నాడు. దీని కోసం మరీ బల్క్ డేట్స్ కూడా ఇచ్చాడు. ఆ త్యాగానికి ప్రతిఫలం ఇప్పుడు సినిమాలో కనిపిస్తోంది. విలనిజంలో నాగార్జున కంటే సౌబిన్ పైనే ప్రేక్షకులు ఎక్కువ సాటిస్ఫై అయ్యారు. కాకులు దూరని కీకారణ్యంలో చిక్కుకున్న నటి పబ్లిక్ టాక్, కలెక్షన్లు పక్కన పెడితే ఈ సినిమాలో సౌబిన్ నటనకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. మరీ ముఖ్యంగా క్రూరత్వంతో ఉన్న పాత్రలో కనిపించడం మామూలు విషయం కాదు. అలాంటిది సౌబిన్ నటించడం కాదు ఏకంగా పాత్రలో జీవించేశాడు. ఒక సన్నివేశం లో అయితే నిజంగానే బురదలో నుండి బయటికి వచ్చి హావభావాలు ఇవ్వడం తన నటనలో పీక్స్ కు గుర్తింపు. ఇక కన్నడ నటి రచిత రామ్ 2013లో రెబల్ స్టార్ ప్రభాస్ డార్లింగ్ సినిమా రీమేక్ బుల్ బుల్ తో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత అతి తక్కువ సమయంలోనే పెద్ద స్టార్లతో నటించే అవకాశాలు దక్కించుకుంది. ఇక 2022లో సూపర్ మచ్చితో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. కాకపోతే ఆ సినిమా ఫలితం నిరాశ పర్చింది. ఇప్పుడు కూలి సినిమా మాత్రం కెరీర్ లో బ్రేక్ ఇచ్చింది. కూలీ.. ఫస్ట్ డే బాక్సాఫీస్ లెక్కలు ఇలా.. సింపుల్ గా కనిపించి సడెన్ గా షేడ్స్ మారిపోయే పాత్రలో రచిత రామ్ అదరగొట్టిందనే చెప్పాలి. అయితే ట్విస్ట్ లు ఇప్పుడు చెప్పి స్పాయిలర్స్ ఇవ్వడం కరెక్ట్ కాదు. అయితే దర్శకుడు లోకేష్ ఆమె పాత్రను రాసుకున్న విధానం బాగుంది. ఆమె పాత్రలో డెప్త్ కూడా ఉంది. ముఖ్యంగా సెకండ్ హాఫ్ ఈమెతో పాటు సౌబిన్ పై సన్నివేశాలు కీలకంగా ఉన్నాయి. అతిథి పాత్రలో నటించిన అమీర్ ఖాన్ మర్చిపోతామేమో కానీ వీళ్ల ఇద్దరి పాత్రలు మాత్రం కచ్చితంగా ఆకట్టుకుంటాయి.

# లైనప్ బాగానే ఉంది.. మరి ఆ సినిమా పరిస్థితేంటి?

**ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుంది.**

**ఎన్టీఆర్- నీల్ ఇద్దరికీ మాస్ లో మంచి ఇమేజ్ ఉన్న కారణంతో ఎన్టీఆర్‌నీల్ సినిమాపై మాస్ లో భారీ అంచనాలున్నాయి**

రీసెంట్ గా హృతిక్ రోషన్ తో కలిసి వార్2 సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించిన మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం కెజిఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్- నీల్ ఇద్దరికీ మాస్ లో మంచి ఇమేజ్ ఉన్న కారణంతో ఎన్టీఆర్‌నీల్ సినిమాపై మాస్ లో భారీ అంచనాలున్నాయి. డ్రాగన్ కోసం తారక్ భారీ మేకోవర్ ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా సినిమాను తెరకెక్కిస్తున్నారు నీల్. ఈ సినిమా కోసం తారక్ కూడా కెరీర్లో మును పెన్నడూ లేనంతగా మేకోవర్ అయ్యారు. ఈ సినిమాకు మేకర్స్ డ్రాగన్ అనే టైటిల్ ను పరిశీలిస్తుండగా మూవీలో ఎన్టీఆర్ క్యారెక్టర్ నెవర్ బిఫోర్ లా ఉంటుందని యూనిట్ సభ్యులంటున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న డ్రాగన్ సినిమా వచ్చే ఏడాది జూన్ లో ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేశారు. 'తలుపులు తెరవబడ్డాయ్'.. బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా? డ్రాగన్ తర్వాత తారక్ ప్లాన్ అదేనా? ఈ సినిమా తర్వాత ఎన్టీఆర్ పలు ప్రాజెక్టులను చేయడానికి ఎగ్జైటింగ్ గా ఉన్నారని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఎన్టీఆర్ డ్రాగన్ సినిమా తర్వాత మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ సినిమాను చేయడానికి రెడీగా ఉన్నారని, త్రివిక్రమ్ మూవీని పూర్తి చేశాక నెల్సన్ డైరెక్షన్ లో ఓ యాక్షన్ ఎంటర్టైనర్ ను చేయడానికి కూడా ప్లాన్ చేస్తున్నారని అంటున్నారు. అదే నిజమైతే మరి దేవర2 పరిస్థితేంటని ఇప్పుడు సందేహాలు నెలకొన్నాయి. కాగా త్రివిక్రమ్ మొదట వెంకటేష్ తో సినిమా చేయనున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ ప్రాజెక్టుకు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది. వెంకీ సినిమాను పూర్తి చేయగానే త్రివిక్రమ్ తారక్ తో సెట్స్ పైకి వెళ్తారని సమాచారం. ఈ నేపథ్యంలో కచ్చితంగా ఉండి తీరుతుంది అని చెప్పిన దేవర2ను తారక్ ఎలా పూర్తి చేస్తారా లేక మరికొంత టైమ్ తీసుకుని దేవర2ను చేస్తారా అనేది చూడాలి.





# అయ్యో పూజా.. ఇక డిసైడ్ చేసేది ఆ ఒక్క సినిమానే

**ఇంస్ట్రీలో పొడుగుకాళ్ల సుందరిగా పేరున్న పూజా హెగ్డేకు టైమ్ కలిసి రావట్లేదు.**

**చాలా కాలంగా ఆమె మంచి సాలిడ్ హిట్ కోసం ఎదురు చూస్తుంది.**

ఇంస్ట్రీలో పొడుగుకాళ్ల సుందరిగా పేరున్న పూజా హెగ్డేకు టైమ్ కలిసి రావట్లేదు. చాలా కాలంగా ఆమె మంచి సాలిడ్ హిట్ కోసం ఎదురు చూస్తుంది. రీసెంట్ గా కార్తిక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన రెట్రోలో హీరోయిన్ గా నటించింది పూజా. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా వెలుగు వెలిగిన పూజాకు.. ప్రస్తుతం తెలుగులో అవకాశాలు రావట్లేదు. డీసెంట్ హిట్ అందుకోవడానికి తీవ్రంగా కష్టపడుతుం. అయితే తాజాగా రజనీకాంత్ కూలీ సినిమాలో మోనికా అనే స్పెషల్ సాంగ్ లో పూజా ఆడిపాడింది. ఈ పాట రిలీజ్ కు ముందు ఫుల్ పాపులారిటీ సంపాదించింది. ఈ పాటకు ఫుల్ క్రేజ్ ఏర్పడింది. అయితే పూజా మరోసారి ట్రోలింగ్ అవుతుంది. నిన్న విడుదలైన కూలీకి మిక్స్ డ్ టాక్ వచ్చింది. ఈ కారణంగానే ఆమెపై ట్రోల్స్ వస్తున్నాయి. వార్ 2పై ఆ వర్గం ఫ్యాన్స్ అప్సెట్.. ఎన్టీఆర్ తప్పుచేశాడా? పూజా ఇందులో ఆకట్టుకునేందుకు బాగా ట్రై చేసినప్పటికీ.. పాట చిత్రీకరణ ఆకట్టుకోలేదు. అలాగే సినిమాలో ఈ పాటను సరైన సన్నివేశంలో ఉంచలేదని అంటున్నారు. కూలీ విడుదలైన తర్వాత పూజా హెగ్డేను తీవ్రంగా ట్రోల్ చేస్తున్నారు. పూజా బ్యాడ్ లక్ కొనసాగుతుందని.. ఆమెపై నెటిజన్లు నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. మోనికా పాటలో పూజా అందంగా, బోల్డ్ గా ఉన్నప్పటికీ.. ఇందులో నటుడు సౌబిన్ షాహిర్ తన డ్యాన్స్ తో ఆకట్టుకున్నాడు. దీంతో ఈ పాటతోనైనా క్రేజ్ వస్తుందని పూజా భావించగా.. రివర్స్ లో ట్రోలింగ్ కు గురైంది. దీంతో డీసెంట్ హిట్ కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. ఈ వారం ఓటీటీ రిలీజులివే.. మరోవైపు, బాలీవుడ్ లో పలు ప్రాజెక్ట్ లు చేస్తుంది. కానీ, అవేం పెద్దగా క్రేజ్ ఉన్న సినిమాలు కావు. దీంతో ఆమె ఆశలన్నీ ప్రస్తుతం విజయ్ జన నాయగన్ సినిమాపైనే ఉన్నాయి. ఇది విజయ్ 63వ సినిమాగా తెరకెక్కుకుంది. హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా, విజయ్ కెరీర్ లో ఇదే ఆఖరు సినిమా అని ఆయన ఇప్పటికే చెప్పేశారు. అయితే ఈ సినిమా ఫలితంపైనే పూజా కెరీర్ ఆధారపడి ఉంది. ఆమెకు భవిష్యత్ లో అవకాశాలు రావాలంటే ఈ సినిమా బాగా ఆడాలి. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్ గా కనిపించనున్నాడు. భారీ అంచనాలతో ఈ సినిమా 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది.

# పిక్‌టాక్ : చీర కట్టులో వింక్‌బ్యూటీ అందం చూశారా?



మలయాళ సినిమా 'ఒరు అదార్ లవ్'తో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్.

మలయాళ సినిమా 'ఒరు అదార్ లవ్'తో ఒక్కసారిగా స్టార్‌డం దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్.

తక్కువ సమయంలోనే ఈ అమ్మడు మోస్ట్ పాపులర్ కావడానికి ప్రధాన కారణం ఒరు అదార్ లవ్ లోని పాటలో ముద్దుగన్ పేల్చడం, కన్ను గీటడం అనే విషయం తెల్సిందే. ఓవర్ నైట్‌లో సోషల్ మీడియా సెన్సేషన్ అయిన ఈ వింక్ బ్యూటీ సినిమాల్లో వరుసగా నటించింది. మొదటి సినిమా ఒరు అదార్ లవ్ ఫ్లాప్ కాగా, ఆ తర్వాత సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడ్డాయి. ఒకటి రెండు సినిమాలు కాస్త పర్వాలేదు అన్నట్లుగా నిలిచినా ఓవరాల్‌గా హీరోయిన్‌గా ప్రియా ప్రకాష్ వారియర్‌కి కచ్చితంగా తీవ్రంగా నిరాశను మిగిల్చాయి అనడంలో సందేహం లేదు. ఆమె నటిగా మరిన్ని సినిమాలు చేస్తుందా లేదా అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉంది. లైనప్ బాగానే ఉంది.. మరి ఆ సినిమా పరిస్థితేంటి? స్కిన్ షో ఫోటోలతో వైరల్ ఓవర్ నైట్ స్టార్‌డం దక్కడంతో సోషల్ మీడియాలో మిలియన్‌ల కొద్ది ఫాలోవర్స్‌ను దక్కించుకున్నారు. దాదాపుగా 77 లక్షల మందిని ఫాలోవర్స్‌గా కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఎక్కువగా స్కిన్ షో ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచే ఈ అమ్మడు అప్పుడప్పుడు చీర కట్టు ఫోటోల వల్ల వార్తల్లో నిలుస్తూ ఉంటుంది అనే విషయం తెల్సిందే. తాజాగా ఈమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా చీర కట్టు ఫోటోల్లో ఈ అమ్మడి అందంకు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న ప్రియా ప్రకాష్ వారియర్‌కి అదృష్టం కలిసి రావడం లేదని, అందుకే ఆఫర్లు పెద్దగా రావడం లేదని కొందరు అంటున్నారు. 'తలుపులు తెరవబడ్డాయ్'.. బెల్లంకొండ కిష్కింధపురి టీజర్ చూశారా? ప్రియా ప్రకాష్ వారియర్ చీర కట్టు ఫోటోలు చేసిన చిన్నా చితకా సినిమాలు పెద్దగా కలిసి రావడం లేదు. అందుకే ప్రియా ప్రకాష్ వారియర్ ప్రస్తుతం పెద్దగా సినిమాలు చేయడం లేదు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఉన్న ఈఅమ్మడు ముందు ముందు మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఇలాంటి అందమైన చీర కట్టు ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈసారి చీర కట్టులో కాస్త ఓల్డ్ గెటప్‌లో, ఏజ్ ఎక్కువ ఉన్న సాదారణ గృహిణి మాదిరిగా ప్రియా ప్రకాష్ ఫోటోలు ఉన్నాయి. అందమైన ప్రియా ప్రకాష్ వారియర్ ఇలా కూడా చాలా అందంగా ఉందని కొందరు అంటున్నారు. నడుము అందం చూపిస్తూ ప్రియా ప్రకాష్ వారియర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. వార్ 2పై ఆ వర్గం ఫ్యాన్స్ అప్సెట్.. ఎన్టీఆర్ తప్పుచేశాడా? నితిన్ చెక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ 2019 నుంచి కెరీర్ ను ఆరంభించిన ప్రియా ప్రకాష్ వారియర్ మొదట నరేష్ అయ్యర్‌తో కలిసి ఫైనల్స్ చిత్రం కోసం నీ మజవిల్లు పోలేన్ అనే పాట పాడింది. ఆ పాట పెద్దగా ఈమెకు గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇక అర్బాజ్ ఖాన్ తో కలిసి హిందీ చిత్రం శ్రీదేవి బంగ్లా సినిమాలోనూ నటించింది. ఆ సినిమా కొన్ని కారణాల వల్ల విడుదల కాలేదు. ఇప్పటికీ ఆ సినిమా లీగల్ సమస్యలు ఎదుర్కొంటూ ఉంది. 2021 లో తెలుగు సినిమా చెక్ తో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. ఆ సినిమాలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ సినిమా డిజాస్టర్‌గా నిలవడంతో ప్రియా ప్రకాష్ వారియర్‌కి తెలుగులో పెద్దగా గుర్తింపు రాలేదు. ఆ తర్వాత కూడా ఒకటి రెండు తెలుగు సినిమాలు, కన్నడ, ఇతర భాషల్లో సినిమాలు చేసింది. కానీ ఏవీ కూడా ఈమెకు హిట్ తెచ్చి పెట్టలేదు.

# 'వార్ 2' రివ్యూ.. ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌ల స్పై యాక్షన్ ఎలా ఉందంటే.?



**సినిమా పేరు: వార్ 2**
**తారాగణం: హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ, అనిల్ కపూర్, అశుతోష్ రాణా, అలియాభట్, బాబీ దేవోల్, శర్వారీ వాఘ్ తదితరులు**
**దర్శకత్వం: అయాన్ ముఖర్జీ**
**సంగీతం: ప్రీతం చక్రవర్తీ, సంచిత్ బల్హారా, అంకిత్ బల్హారా..**
**నిర్మాత: ఆదిత్య చోప్రా**
**నిర్మాణం: యష్‌రాజ్ ఫిలిమ్స్**
**విడుదల తేదీ : ఆగష్టు 14**
**కెమెరా: బెంజమిన్ జాస్పర్**

ఎన్టీఆర్ తొలిసారి బాలీవుడ్‌లో నటించిన సినిమా 'వార్ 2'. రాజమౌళి 'ఆర్ఆర్ఆర్' తర్వాత దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు తారక్. దాంతో బాలీవుడ్ దర్శకుల దృష్టి తారక్‌పై పడింది. అందులో భాగంగా వచ్చిన అవకాశమే ఈ 'వార్ 2'. పైగా 'ఆర్ఆర్ఆర్' తర్వాత తారక్ నటించిన భారీ మల్టీస్టారర్ ఈ సినిమా. ఇందులో ఆయన హృతిక్ రోషన్‌తో కలిసి నటించారు. యష్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో ఇప్పటివరకూ వచ్చిన సినిమాలన్నీ విజయాలను అందుకున్నాయి. ఈ క్రమంలో వచ్చిన అదే సంస్థ నుంచి వచ్చిన మరో పానిండియా ప్రయత్నం ఈ 'వార్2'. నిర్మాణంలో ఉన్నప్పుడే ఈ సినిమాపై ఎన్నో అంచనాలేర్పాయి. ఎట్టకేలకు గురువారం ఈ సినిమా విడుదలైంది. మరి అందరి అంచనాలనూ 'వార్ 2' నిజం చేసిందా? యష్‌రాజ్ స్పై యూనివర్స్‌లో మరో విజయం చేరినట్టేనా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

**కథఃజి**

ఇండియన్ రా ఏజెన్సీలో ప్రముఖుడైన ఏజెంట్ కబీర్(హృతిక్) కిరాయి హంతకుడిగా మారి హత్యలు చేస్తుంటాడు. ఇదిలావుంటే.. చైనా, రష్యా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్ దేశాలన్నీ ఒక కోటరీగా మారి, 'కలి' పేరుతో ఇండియా పతానానికి ప్లాన్ చేస్తాయి. ఈ మిషన్‌ని కబీర్‌కు అప్పజెబుతాయి. కబీర్‌ను అడ్డుకునేందుకు విక్రమ్ చలపతి(జూనియర్ ఎన్టీఆర్) రంగంలోకి దిగుతాడు. అసలు కబీర్‌కీ, విక్రమ్‌కు మధ్య ఉన్న బంధం ఏంటి? 'కలి' వల్ల భారత ప్రధానికి పొంచివున్న ముప్పును వీరిద్దరూ ఎలా ఆపారు? ఈ మిషన్‌లో వింగ్ కమాండర్ కావ్య లూత్ర(కియారా అద్వానీ) పాత్ర ఏంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

**విశ్లేషణఃజి**

గతంలో వచ్చిన యష్‌రాజ్ స్పై థ్రిల్లర్స్ మాదిరిగానే ఇది కూడా సాగింది. టామ్ అండ్ జెర్రీని తలపించే కబీర్, విక్రమ్‌ల పోరాటం, ఎత్తుకు పైఎత్తులు ఆడియన్స్‌ని అలరియస్తాయి. ఓ క్రేజీ యాక్షన్ ట్రీట్ ఈ సినిమా. ఒకదాన్ని మించి ఒకటిగా ఇందులో యాక్షన్ సీక్వెన్స్ దర్శకుడు అయాన్ ముఖర్జీ డిజైన్ చేశారు. అలాగే కథలోని ట్విస్టులు, టర్నింగ్‌లు మంచి సర్‌ప్రైజ్‌ని ఇస్తాయి. డిఫరెంట్ మైండ్ సెట్‌తో, అందుకు తగ్గట్టు విభిన్నమైన బాడీ లాంగ్వేజ్‌తో హృతిక్, తారక్ అదరగొట్టేశారు. కథ పాతదే అయినా.. కథనంలో ఆకట్టుకున్నారు దర్శకుడు అయాన్ ముఖర్జీ. అయితే.. స్టాంగ్ ఎమోషన్స్ లేకపోవడం ఈ కథలో పెద్ద మైనస్. కథలో దేశభక్తి ఉంది కానీ.. యాక్షన్ గోలలో పడి దాన్ని సరిగ్గా ఆవిష్కరించలేదేమో అనిపిస్తుంది. హీరోలిద్దరూ మధ్య గొడవకు దోహదపడ్డ పరిస్థితులు కాస్త బలంగా ఉంటే దాని వల్ల వచ్చే ఇంపాక్ట్ కూడా బావుంది. కానీ ఈ సినిమాలో అదే లోపించింది. సెకండాఫ్ కాస్త డల్‌గా అనిపిస్తుంది.

**నటీనటులుఃజి**

ముఖ్యంగా తారక్ నటన, యాటిట్యూడ్ ఫ్యాన్స్‌కు మంచి విందు బోజనమే. ఇక హృతిక్ అయితే.. తన మార్క్ ప్రజెన్స్‌తో కట్టిపడేశాడు. 'వార్ 1'ను మించి అలరించారాయన. ఇక యాక్షన్ పార్ట్‌లో అయితే.. ఆయన అలవోకగా చేసిన ఫైట్స్ సినిమాకే హైలైట్. అనిల్ కపూర్, అశుతోష్ రాణా ఎప్పటిలాగే అద్భుతంగా నటించారు. కియారా అద్వానీది ఇందులో లిమిటెడ్ రోల్. ఉన్నంతలో బాగానే చేసింది.

**టెక్నికల్‌గాఃజి**

ఇద్దరూ స్టార్ హీరోలను పెట్టి సినిమాను తీసినందుకు ముందుగా దర్శకుడు అయాన్ ముఖర్జీని మెచ్చుకోవాలి. ఒకరిని తక్కువ కాకుండా ఒకరిని ఎక్కువ కాకుండా హృతిక్‌ని, ఎన్టీఆర్‌ని బ్యాలెన్స్‌డ్‌గా అయాన్ చూపించిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఆదిత్య చోప్రా రాసిన కథ బాగున్నా, అతడి పాత యాక్షన్ సినిమాలను ఇది గుర్తు చేస్తుంది. శ్రీధర్ రాఘవన్ స్క్రీన్‌ప్లే ప్రేక్షకులను మెప్పిస్తుంది. బెంజమన్ జాస్పర్ సినిమాటోగ్రఫీ ఆకట్టుకుంటుంది. యాక్షన్ సన్నివేశాలను అత్యంత సహజంగా చిత్రీకరించారు. ప్రీతమ్ అందించిన పాటలు బాగున్నాయి. సంచిత్, అంకిత్ ద్వయం సమకూర్చిన నేపథ్య సంగీతం సినిమాపై బలమైన ప్రభావాన్ని చూపించింది. సినిమా నిర్మాణం ఉన్నతంగా ఉంది. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుని ఉంటే బాగుండేది. ముఖ్యంగా విరామానికి ముందు ప్రైవేట్ జెట్‌లో వచ్చే సన్నివేశాలు కొంత అతిశయంగా అనిపిస్తాయి. మొత్తానికి, 'వార్ 2' ఒక యాక్షన్ థ్రిల్లర్‌గా ఎన్టీఆర్, హృతిక్ అభిమానులను, యాక్షన్ ప్రియులను అలరించేలా ఉంది.

**బలాలుఃజి**

**హృతిక్, తారక్ నటన, యాక్షన్ ఎపిసోడ్స్, నేపథ్య సంగీతం..**

**బలహీనతలుఃజి**

**కథ, కొన్ని పేలవమైన సన్నివేశాలు..**

**రేటింగ్ : 3/5**

Editor, Printed, Published and Owned by RACHAKONDA CHANDRA SEKHAR RAO , H. NO. 14-15/3, INDIRA GANDHI NAGAR, MANDAL-VELDURTHI, KURNOOL, ANDHRA PRADESH - 518216, Printed at VSAR PUBLICATIONS , 41/1077,SANKARAPURAM, KADAPA, Y.S.R., ANDHRA PRADESH - 516002. E-mail : arunabhumi6@gmail.com. RNI : APTEL/25/A1236, Cell : +91 99899 24749